12 . 12. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 192 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## కాంగ్రెస్ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటీ

ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ,

మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం

**న్యూఢిల్లీ,డిసెంబర్11 వెలుతురు:**

'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక



# తొలివిడతలో కాంగ్రెస్ హవా

### 90శాతం సర్పంచ్ స్థానాల్లో పాగా

### అత్యధిక సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్ మద్దతుదారులు

**హైదరాబాద్,డిసెంబర్11 వెలుతురు:**
స్థానిక ఎన్నికల తొలి విడతలో కాంగ్రెస్ సత్తా చాటింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాదించారు. దాదాపు 90శాతం స్థానాల్లో విజయ ఢంకా ఎగురేశారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతుండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తమ హవాను చాటారు. మొత్తం 4,231 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగ్గా, వెలువడుతున్న తొలి ఫలితాల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇదిలా ఉండగా.. గురువారం సాయంత్రం సమయానికి వెలువడిన ఫలితాలు ఇలా ఉన్నాయి... కాంగ్రెస్: 1733, బీఆర్ఎస్ 721, బీజేపీ 133 ఇతరులు 311 స్థానాల్లో గెలుపొందారు. 90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకులు దీనిని ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికలలో భాగంగా తొలి విడత పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానాలకు పోలింగ్ జరిగింది. సాధారణ ఎన్నికలతో పోల్చితే సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒక్కో జిల్లాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ జరిగిన స్థానాలతో పాటు, ఎన్నికలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే పైచేయిగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకగ్రీవమైన 45 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకంగా 32 స్థానాలను దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 5, యాదాద్రి జిల్లాలో 10 ఏకగ్రీవ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయ డంకా మోగించారు. మొదటి విడతలో







### ప్రజాసేవకు అంకితమైన నేత

## ప్రణబ్ ముఖర్జీ

- జయంతి సందర్భంగా సీఎం రేవంత్ నివాళి

**న్యూఢిల్లీ,డిసెంబర్11 వెలుతురు:**
భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. దశాబ్దాల పాటు ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.. అని

### ఆందోళనకరంగా

## అమిత్ షా తీరు

- ఆయన భాష కూడా సరిగా లేదు
- విపక్ష నేత రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,డిసెంబర్11 వెలుతురు:**
ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని..అమిత్ షా ప్రసంగాన్ని

## నాన్ బెయిలబుల్ వారెంట్ అబద్ధం

### - కొండా సురేఖ

**హైదరాబాద్,డిసెంబర్ 11 వెలుతురు :**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావా కేసులో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయినట్లు తనపై జరుగుతున్న ప్రచారంపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించారు. కొన్ని పత్రికలు, ఛానళ్లు, వెబ్ సైట్లలో తనకు కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవం అని ఆమె గురువారం హదరాబాద్‌లో స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణ.. ఫిబ్రవరి 5వ తేదీన ఉందన్నారు. ఆ రోజు జరిగే విచారణకు హాజరుకావాలని కోర్టు తనకు స్పష్టం చేసిందన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు.



### 17 నుండి 21 వరకు

## రాష్ట్రపతి పర్యటన

- శీతాకాల విడిది సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,డిసెంబర్11 వెలుతురు:**
శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర

### వంటింటి సామాన్లతో

## సిద్ధంగా ఉండండి

- సర్‌లో ఓట్లు తొలగిస్తే దాడి చేయండి
- మహిళలకు మమతా బెనర్జీ పిలుపు

**కోల్‌కతా, డిసెంబర్11 వెలుతురు:**



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ మరోమారు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా గురువారం



## పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ

- రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు
- అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణం
- గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్లకు అనుమతి
- 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చ
- క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల పెట్టుబడులు
- 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి,డిసెంబర్11 వెలుతురు:**
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి తెలిపారు. అమృత్ 2 లో భాగంగా 2026 మార్చి 31 కల్లా పెండింగ్ పనులు ప్రారంభించాలని కేంద్రం స్పష్టం చేసిందని.. అమృత్ 2లో భాగంగా



## ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్

- వాణిజ్య సంబంధాలపై చర్చించినట్లు సమాచారం

**న్యూఢిల్లీ,డిసెంబర్11 వెలుతురు:**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ఇరువురు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన తర్వాత.. ట్రంప్‌నకు మోదీ ఫోన్ చేయడంపై సర్వత్రా ఆసక్తి రేపుతోంది. భారత్-అమెరికాల మధ్య వాణిజ్య సంబంధాలు, ప్రపంచ పరిణామాలపై ట్రంప్‌తో మోదీ మాట్లాడినట్టు సమాచారం.

## గజ్జెల ధనమ్మ బాలరాజు గౌడ్ కి మళ్లీ పట్టం కట్టిన పలివెల గ్రామ ప్రజలు

### నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు

### మీ పలివెల గ్రామ సర్పంచ్ గజ్జెల ధనమ్మ బాలరాజు గౌడ్

**మునుగోడు డిసెంబర్ 11 వెలుతురు:**
మునుగోడు మండలంలో పలివెల గ్రామంలో రెండవసారి సర్పంచ్ గా బిఆర్ఎస్ అభ్యర్థి గజ్జల ధనమ్మ బాలరాజ్ గౌడ్ గెలవడం జరిగింది. ధనమ్మ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ నాకు సహకరించిన గ్రామ ప్రజలకు యువతకు అన్ని వర్గాలకు సమన్యాయం చేసి అన్ని విధాలుగా గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన వార్డ్ మెంబెర్స్ నాతి రాంబాబు, బత్తుల శేఖర్, జ్యోతి, మరియు సీనియర్ నాయకులు పూల వెంకన్న పాలకూరి వెంకన్న బండ భాస్కర్ రెడ్డి కొండవీటి శ్రీనివాస్ రెడ్డి గోపిడి రవీందర్ రెడ్డి మిర్యాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు



వెలుతురు

## ప్రజాసేవకు అంకితమైన నేత ప్రణబ్ ముఖర్జీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ఢిల్లీలోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి.. ప్రణబ్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, నాయకులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ భేటీ

ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

## వంటింటి సామాన్లతో సిద్ధంగా ఉండండి

మహిళలను ఉసిగొల్పారు. ఆ సవరణ తర్వాత ఓటరు జాబితాలో పేర్లు తొలగింపునకు గురైతే కిచెన్ టూల్స్‌తో సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ పేరుతో మీ తల్లులు, సోదరీమణుల ఓట్లను లాక్కుంటారా..? ఎన్నికల సమయంలో దిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి మిమ్మల్ని బెదిరిస్తారు. జాబితాలో మీ పేరు లేకపోతే..మీ వద్ద వంటగదిలో వాడే పరికరాలు ఉన్నాయికదా..! వంటచేసేటప్పుడు వాడే ఆ పరికరాలు మీ బలం. మహిళలు ముందుండి పోరాడుతారు. మగవారు వారివెనక ఉంటారు. మహిళలా లేక భాజపానా..? ఎవరు బలవంతులో చూడాలని అనుకుంటున్నాను. నేను లౌకికవాదాన్నే నమ్ముతాను. ఇక్కడి ప్రజలను విభజించేందుకు ఎన్నికల సమయంలో భాజపా డబ్బు వాడి, వేరే రాష్ట్రాల నుంచి మనుషుల్ని దింపుతుంటుంది. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాశ్ చంద్రబోస్ వంటివారు ఏనాడు ప్రజలను విభజించేలా వ్యవహరించలేదు. మరి మీరంతా ఎవరు..? భారత స్వాతంత్య్రం కోసం బెంగాల్ ప్రజలు ప్రాణాలు త్యాగం చేశారు. ఇప్పుడు భారత పౌరులుగా నిరూపించుకోవాలని కృష్ణానగర్ ప్రాంతంలో నిర్వహించిన ర్యాలీలో దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో భాజపా ఎంపీలకు ఇటీవల ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి) దిశానిర్దేశర చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు.

## ఆందోళనకరంగా అమిత్ షా తీరు

ఉద్దేశించి అన్నారు. 'బుధవారం నాటి సమావేశంలో.. ఓటు చోరీ అంశంపై మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావాలని అమిత్ షాకు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు. మీరూ ఆ విషయాన్ని గమనించే ఉంటారు' అని అమిత్ షానుద్దేశించి రాహుల్ అన్నారు. అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. నిన్న చర్చలు జరిగే సమయానికి అమిత్ షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపాయి. లోక్ సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బంది పడ్డారని చెప్పాయి. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షించి మందులు ఇచ్చారని పేర్కొన్నాయి. కాగా, ఈ చర్చ సందర్భంగా.. అమిత్ షా సుమారు 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఓటు చోరీ అంశంపై రాహుల్ చేస్తున్న ఆరోపణల్ని కొట్టిపారేశారాయన. కాంగ్రెస్ పార్టీయే ఓటు చోరీకి పాల్పడిందని, నాయకత్వ లోపమే ఆ పార్టీ ఎన్నికల్లో పరాజయం చెందడానికి కారణమని షా విమర్శించారు.

## ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్

అలాగే ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యంపై కూడా ఇరు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. వ్యాపారం, సాంకేతికత, రక్షణ, భద్రత రంగాల్లో సహకారంపై సంభాషణ జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అయితే.. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ముగిసిన రోజుల వ్యవధిలోనే మోదీ ట్రంప్‌తో ఫోన్ చేసి మాట్లాడటంపై సర్వత్రా చర్చనీయాంశమైంది.

## నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

**- కొన్ని రాష్ట్రాల్లో పొడిగించిన ఎన్నికల సంఘం**

**న్యూఢిల్లీ,డిసెంబర్11 వెలుతురు:**

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్




ఇచ్చింది. వీటిలో తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ గడువును పొడిగించింది. పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, లక్షద్వీప్, గోవాల్లో మాత్రం ఈ గడువు గురువారంతో ముగిసింది. తమిళనాడు, గుజరాత్‌లలో డిసెంబర్ 14వరకు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులకు డిసెంబర్ 18వరకు, ఉత్తర్ ప్రదేశ్‌లో డిసెంబర్ 26 వరకు గడువు పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. వీటికి అనుగుణంగా సవరణ జాబితా ప్రచురణ తేదీలు కూడా మార్చినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సర్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 'సర్' గడువును పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. రెండో దశ కింద మొత్తం 12 రాష్ట్రాల్లో, యూటీల్లో 'సర్' ప్రక్రియ చేపట్టింది ఈసీ. అందులో భాగంగా డిసెంబర్ 11లోగా పూర్తి చేయాలని నిర్ణయించింది. గోవా, లక్షద్వీప్, రాజస్థాన్, పశ్చిమ్ బెంగాల్‌లలో ఈ గడువు ముగిసింది. ఈ నాలుగు రాష్ట్రాల ముసాయిదా ఓటర్ల జాబితా డిసెంబర్ 16 ప్రచురించనున్నట్టు ఈసీ తెలిపింది. 2026లో పశ్చిమ్ బెంగాల్‌లో ఎన్నికల నేపథ్యంలో.. 'సర్' గడువు పొడిగిస్తారని అంతా భావించారు. కానీ, ఈసీ ఆ అవకాశం లేకుండా చేసింది. తాజా పొడిగింపునకు ముందు ఈసీ కేరళ షెడ్యూల్‌ను సవరించింది. డిసెంబర్ 18 వరకూ గడువు నిర్దేశరచింది. ఈనెల 23న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామని పేర్కొంది.

# తొలివిడతలో కాంగ్రెస్ హవా

3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగ్గా, కౌంటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. బ్యాలెట్ పత్రాల లెక్కింపు మ్యాన్యువల్‌గా జరుగుతున్నందున, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఫలితాలు వెల్లడికావడానికి కొంత ఆలస్యం అవుతోంది. ఎంత ఆలస్యమైనా ఈరోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో దాదాపు 79.15శాతం పోలింగ్ నమోదైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాలు నిర్వహించకుండా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ దాదాపు ప్రశాంతంగా ముగిసింది.. క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు అధికారులు.. పోలింగ్ కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం 1 గంటలోపు ఉన్న వారికి టోకెన్లు జారీ చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బ్యాక్స్ లను సీల్ చేశారు.. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు చేపట్టారు.. సర్పంచ్, వార్డు మెంబర్ల బ్యాలెట్ పత్రాలు వేరు చేసి, కట్టలు కట్టే ప్రక్రియ కొనసాగించారు.. అత్యధికంగా యాదాద్రి జిల్లాలో 87.93 శాతం పోలింగ్. మెదక్ జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు. వరంగల్ జిల్లాలో 81.2 శాతం పోలింగ్ నమోదు. ములుగు జిల్లాలో 73.57 శాతం, హన్మకొండలో 75.6 శాతం, జనగాంలో 71.96 శాతం పోలింగ్ నమోదు. సూర్యాపేట జిల్లాలో 87.77 శాతం పోలింగ్ నమోదు. నల్గొండ జిల్లాలో 81.63 శాతం పోలింగ్ నమోదు. నిర్మల్ జిల్లాలో 79.81 శాతం పోలింగ్ నమోదు. ఆదిలాబాద్‌లో 69.10 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మంచిర్యాల జిల్లాలో 77.34 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. వరంగల్ జిల్లాలో 81.2? ఓటింగ్ నమోదు.. 1గంటకు పోలింగ్ కేంద్రాల ప్రధాన గేట్లకు తాళాలు.. పోలింగ్ బూత్ ల వద్ద బారులు తీరిన ఓటర్లు.. ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా మధ్యాహ్నం 1గంట వరకు 84.2 శాతం పోలింగ్ నమోదు.. 10 నుంచి 12 శాతం ఓటర్లు క్యూ లైనల్లోనే.. 1గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.. భద్రాచలం, సారపాక మేజర్ పంచాయతీలో ఇంకా బారులు తీరిన ఓటర్లు.. గేట్లు వేసి లోపల ఉన్న వారికి ఓటింగ్‌కు అవకాశం ఇచ్చారు. ఖమ్మం జిల్లా మంచుకొండ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏసీపీ రమణమూర్తిని పోలింగ్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. సిద్దిపేట జిల్లా ములుగు (మం) బహిలంపూర్ గ్రామంలో పోలీసులకు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం.. జరిగింది. పోలింగ్ కేంద్రం వద్దకి గుంపులు గుంపులుగా రావొద్దన్న పోలీసులు.. ప్రశాంతంగా నడుస్తున్న పోలింగ్ సరళిని పోలీసులు చెడగొడుతున్నారని గ్రామస్థుల ఆగ్రహం. వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం తోటగోపాయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మదరవేన పర్వతాలు యాదవ్ ను మంథని సీఐ రాజు ఇంటి లోపల నుంచి బయటకు ఈడ్చుకుంటూ వచ్చి లాఠీతో తీవ్రంగా దాడి చేసినట్లు గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితుడు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ తాను నిన్న రాత్రి మంథని నుంచి ఇంటికి వస్తుండగా లక్కేపూర్ గ్రామానికి చెందిన కొంతమంది తన ద్విచక్ర వాహనానికి అడ్డు వచ్చి నాతో గొడవ పడి దాడి చేశారని తెలిపారు. తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రుద్రంగి మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.. ప్రజల స్పందన చూస్తే మొదటి విడత జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారన్న ధీమా.. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం.. పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది.. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్ పై హరీష్ రావు కేటీఆర్ తెలంగాణకు పేరు వస్తే ఎందుకు ఇంత కడుపు మంట.. తెలంగాణ సబ్బండ వర్గాలు అభివృద్ధి కోరుకుంటే, దుబాయ్ వాట్సప్ గ్రూపుల ద్వారా విష ప్రచారం చేయడం, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరైనది కాదన్నారు. శంషాబాద్‌లో బ్యాలెట్ పత్రాన్న చింపేసిన వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది.

శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ పరిధిలోని బురుజు గడ్డ తండాలో పోలింగ్ కేంద్రంలో ఉదయం ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి బ్యాలెట్ పత్రాన్ని చించి వేశారు. ఈ ఘటనలో ఎలక్షన్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో ఎన్నికల సరళిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని అన్నారు. ఐఐటీ గౌహతిలో థర్డ్ ఇయర్ చదువుతున్న అశ్విత.. ఓటు వేయడానికి ఐఐటీ గౌహతి నుంచి కంది గ్రామానికి వచ్చి ఓటు వేసింది.తొలి విడత పంచాయతీ ఎన్నికలు వేములవాడ నియోజకవర్గంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో తన తల్లిని గెలిపించాలని ఓటర్లను వేడుకుంటున్న యువతి పలువురిని ఆకర్షిస్తుంది. మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ ప్రస్తుతం ఊపందుకుంది. అనుపురం గ్రామంలో ఎస్సీ మహిళ స్థానానికి ముగ్గురి మధ్యలో తీవ్ర పోటీ ఉంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి బారులు తీరారు. గజ్వేల్ మండలం అక్కారంలో ప్రలోభాల పర్వం.. కారులో తరలిస్తున్న రూ. 2.25 లక్షలు పట్టుకున్న పోలీసులు.. జగదేవ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి డబ్బుగా పోలీసుల అనుమానం.. జనకం పెట్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి.. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది.. ఒంటి గంటగంటకు క్యూలైన్లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తాం.. అన్నారు.

# పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ

506 పెండింగ్ ప్రాజెక్టులను రూ.9,613 కోట్ల నిధులతో చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రూ.163 కోట్లతో అమరావతిలో లోక్ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలిచే ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. ఎల్ 1 బిడ్లను ఆమోదించే బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరావతిలో ఇ 3 రోడ్డు విస్తరణకు ఎల్ 1 బిడ్ ఆమోదానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎండీకి బాధ్యతలు అప్పగించామన్నారు. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్థసారథి తెలిపారు.చిత్తూరు జిల్లా కుప్పంలో పలార్ నదిపై చెక్ డ్యాం నిర్మాణానికి రూ.15.96 కోట్ల నిధులను పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించిందన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 417 టీచర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సాంఘిక సంక్షేమం విభాగంలో సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులను చైర్మన్లు, మెంబర్లుగా నియమించే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కీలక ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల రూపాయల పెట్టుబడులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం చెప్పిందని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన 11 సంస్థల ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు తయారు చేయడం కోసం ముందుకు వచ్చిన పలు సంస్థల ప్రతిపాదనలకు, అలాగే క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇటీవల ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న పలు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 సంస్థలకు సంబంధించి 20267 కోట్ల రూపాయల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచడాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. విద్యుత్ చార్జీలను రూ. 5.12 నుంచి 4 రూపాయలకు తీసుకురావాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. దీని కోసం రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం పలు సంస్థల ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించిందన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రాడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 ఏళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభిం చాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మహిళల ప్రపంచ కప్ గెలుపులో విశేష ప్రతిభ చూపిన రాష్ట్ర క్రీడాకారిణి శ్రీ చరణికి ప్రోత్సాహకం ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు, విశాఖపట్నంలో 500 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్థసారథి చెప్పారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటిపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు అదనంగా సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల అదనపు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం కలిన బీసీ వినియోగదారులకు రూ.20 వేల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రూ.5445 కోట్ల అంచనా బడ్జెట్‌తో పీఎం సూర్యఘర్ ప్రాజెక్టును రాష్ట్రంలో అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. ⁘ాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం తెలిపారన్నారు. ఏడాది కాలంలోనే రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని రెవెన్యూ విభాగాన్ని సీఎం ఆదేశించారని తెలిపారు. 22 ఏ , మ్యుటేషన్, రీ సర్వే సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని.. ఆపై రెవెన్యూ రికార్డులన్నింటినీ బ్లాక్ చైన్ టెక్నాలజీ , క్లౌడ్‌లో సేవ్ చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు. తద్వారా రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

ప్రభుత్వ విభాగాలు, రాష్ట ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, ఉఊఓఅ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అర. ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# మీరు చేయాల్సిన పనులు నాకే చెబితే ఎలా?

**- మంత్రులతో సిఎం చంద్రబాబు వ్యాఖ్య**


**- కేబినేట్‌కు మంత్రుల ఆసల్యంపై ఆగ్రహం**

**అమరావతి,డిసెంబర్11 వెలుతురు:**

ఏపీ కేబినెట్ సమావేలో పలు కీలక ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం పలు అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో భూ కేటాయింపులు, రెవెన్యూ సమస్యలపై జిల్లాలో సమీక్షించాలని ఇంచార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. మంత్రులు పరిష్కరించాల్సిన పనులను తమ దృష్టికి తీసుకొస్తే ఎలా అని సీఎం ప్రశ్నించారు. ఇక చేనేతలకు ఉచిత విద్యుత్ అంశాన్ని ఆర్థిక శాఖ పెండింగ్‌లో ఉంచడంపై పలువురు మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సూర్యఘర్‌తో



అనుసంధానం చేశారని మంత్రులు చెప్పారు. అయితే సూర్యఘర్‌తో సంబంధం లేకుండా చూడాలని... దీనిని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో గృహాలు నిర్మించని లబ్ధిదారుల పట్టాలు రద్దు చేయాలని పలువురు మంత్రులు కోరారు. చాలా ప్రాంతాల్లో ఇల్లు నిర్మించకుండా వృధాగా ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇప్పటికే లబ్ధిదారుల పేరిట స్థలాలు రిజిస్టర్ అయి ఉన్నాయని మరికొంతమంది మంత్రులు చెప్పారు. పట్టాలు రద్దు చేయడం సాధ్యం కాదని సీఎం దృష్టికి మంత్రి అచ్చెన్నాయుడు తీసుకెళ్లగా.. ఇది నిజమేనని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తెలిపారు. దీనిపై మంత్రులు కూర్చొని ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు. లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చి ఇల్లు నిర్మిస్తారా? లేదా? అనేది తెలుసు కోవాలన్నారు. ఒకవేళ ఇల్లు కట్టుకోకపోతే కొత్త లబ్ధిదారులకు మూడు సెంట్లు ఇవ్వాలని గతంలో చెప్పిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. అలాగే రెవెన్యూ సమస్యలన్నీ కూడా ఏడాదిలోగా పరిష్కరించాలని సీనియర్ ఐఏఎస్ అధికారి సాయి ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అయితే, కేబినెట్ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన నలుగురు మంత్రులపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. మంత్రివర్గ సమావేశానికి ఆలస్యంగా వస్తే ఎలా అని ప్రశ్నించారు. కనీసం



సరైన క్రమశిక్షణ పాటించాలి కదా అని మందలించారు. మంత్రి మండలి సమావేశం ఉదయం 10:30 గంటలకు అని ముందే తెలుసు కదా అని నిలదీశారు. ఈ సమావేశానికి తగ్గినట్లుగా మంత్రులు ఎందుకు ప్లాన్ చేసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సారి నుంచి కేబినెట్ భేటీకి ఆలస్యంగా వస్తే సహించేది లేదని మంత్రులకు వార్నింగ్ ఇచ్చారు.

# కరీంనగర్ పార్లమెంట్ లో సత్తా చాటిన బీజేపీ

- 40కి పైగా స్థానాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు
- గత పంచాయతీ ఎన్నికల్లో పార్లమెంట్ మొత్తం పోటీ చేసినా 21 స్థానాలకే పరిమితం
- ఈసారి తొలిదశలోనే 40 స్థానాలకుపైగా కైవసం చేసుకున్న కమలనాథులు
- చక్రం తిప్పిన బండి సంజయ్
- కార్యకర్తలకు అండగా ఉంటూ వ్యూహాత్మక ప్రణాలిక రచించిన వైనం
- 2, 3 దశల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కంటే అధిక స్థానాలు సాధించేలా వ్యూహం రూపొందించిన సంజయ్



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 11:**
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటింది. గత పంచాయతీ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ పరిధిలోని మొత్తం 800లకు పై చిలుకు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహిస్తే.... కేవలం 22 స్థానాల్లో మాత్రమే బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గెలిచారు. కానీ ఈసారి మాత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ కమార్ ఆధ్వర్యంలో తొలి దశ ఎన్నికల్లోనే 40కి పైగా స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయ కేతనం ఎగరేయడం విశేషం. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తొలిదశ ఎన్నికల్లో 160 స్థానాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు పోటీ చేశారు. అందులో నాలుగో వంతుకుపైగా స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం విశేషం. తొలిదశ ఎన్నికల్లో గెలిచిన మరో 10 మందికి ఇండిపెండింట్ అభ్యర్థులు సైతం బండి సంజయ్ సమక్షంలో బీజేపీ గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు జిల్లా బీజేపీ నేతలతో, బండి సంజయ్ తో మంతనాలు జరుపుతున్నారు. కేంద్ర నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా గ్రామాల అభివృద్ధికి నయాపైసా కూడా ఇయ్యకపోవడమే ఇందుకు కారణమని ఇండిపెండెంట్ అభ్యర్థులు చెబుతున్నారు. పైగా బండి సంజయ్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా కొనసాగుతన్నందున ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్ తోపాటు కేంద్రంతో మాట్లాడిన అత్యధిక నిధులను గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకొచ్చే అవకాశముందని వారు భావిస్తున్నారు. బండి సంజయ్ సైతం... గ్రామాల అభివృద్ధిపై తాను ప్రత్యేక చొరవ తీసుకుని వివిధ రూపాల్లో నిధులు తీసుకొస్తానని పలుమార్లు చెప్పడంతో బీజేపీలో చేరితేనే తమ గ్రామాలకు ప్రయోజనం ఉంటుందని భావిస్తున్న పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఈ మేరకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పార్టీ గుర్తుల్లేకుండా ఎన్నికలు జరుగుతుండటంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రచారం చేయలేదు. కానీ బీజేప పక్షాన పోటీ చేస్తున్న అభ్యర్థులందరితో నిరంతరం టచ్ లో ఉన్నారు. వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని వారికి వివరిస్తూ... అప్రమత్తం చేస్తూ వచ్చారు. టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పోల్ మేనేజ్మెంట్ పై పలు సూచనలు చేశారు. చివరి నిమిషం వరకు అభ్యర్థుల పరిస్థితిపై ఆరా తీస్తూనే గెలుపు తీరానికి చేర్చడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవడం గమనార్హం. వాస్తవానికి తొలి దశ ఎన్నికల్లో 30 స్థానాల్లో మాత్రమే విజయం సాధిస్తామని బీజేపీ నేతలు అంచనా వేశారు. 2, 3 దశ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ధీటుగా స్థానాలను కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయని భావించారు. కానీ తొలిదశలోనే అనుకున్నదానికంటే ఎక్కువ సీట్లు రావడంతో బీజేపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

# తొలి విడతలో 90శాతంపైగా కాంగ్రెస్ సర్పంచ్‌లు

- ప్రజల మద్దతు అనూహ్యంగా ఉంది
- కాంగ్రెస్ ఘన విజయంపై పిసిసి చీఫ్ హర్షం

**హైదరాబాద్,డిసెంబర్11( వెలుతురు):**
రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజాప్రభుత్వం పట్ల ప్రజలు మరోమారు విశ్వాసం ప్రకటించారని అన్నారు. ఇది తమకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని అన్నారు. ఇందుకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల తొలి విడతలో.. కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలుపొందడం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పార్టీ తరఫున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం- అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం అని వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని.. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

# ఫుట్ బాల్ సరదా కోసం సీఎం 100 కోట్లు ఖర్చు చేస్తున్నారు ..!?

- ఎవడబ్బ సొమ్మని 100 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు...?
- ఇచ్చిన హామీలు అమలు చేయని సీఎంను ప్రజలే ఫుట్ బాల్ ఆడుకుంటారు...!
- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:**
ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్ బాల్ సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి .. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారనీ బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే....

- సీఎం ఫుట్ బాల్ సరదా కోసం రూ.100 కోట్లకుపైగా ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా.. ఇది ముమ్మాటికి ఆర్థిక నేరమేనన్నారు..
- ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడానికి ప్రభుత్వం రూ.ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో, ఏ యో శాఖల నుంచి ఖర్చు చేస్తోందో, ఎందుకు ఖర్చు చేస్తోందో సీఎం వివరణ ఇవ్వాలి.
- సీఎం రేవంత్ టీమ్ ను సింగరేణి స్పాన్సర్ చేస్తోందని మీడియాలో చూసాను. ఈ ఫుట్ బాల్ ఆట కోసం సింగరేణి డబ్బులను ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎందుకు ఖర్చు చేస్తున్నారు.
- ఇవే డబ్బులను సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేదంటే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు కదా
- ప్రభుత్వ శాఖలేవైనా దుబారా ఖర్చులు చేస్తే ను కట్టడి చేయాల్సిన సీఎం, స్వయంగా తన సరదా కోసం దుబారా చేయడం ఆర్థిక నేరమే
- మెస్సీ టీమ్ తో రేవంత్ టీమ్ ఫుట్ బాల్ ఆడడం వల్ల రాష్ట్రానికి వచ్చే ప్రయోజనమేంటో సీఎం చెప్పాలి.
- అంతర్జాతీయ ఫుట్ బాల్ దిగ్గజం లియోనిల్ మెస్సీ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడితే, అప్పీయరెన్స్ ఫీజు కింద రూ.70 కోట్లు తీసుకుంటారని మీడియా చూసా( %ాబఎంవష్ శీ జశీతీతీవష్ఱశీశీ%). మరి మెస్సీకి ఇచ్చే అప్పీయరెన్స్ ఫీజు ఏ ప్రభుత్వ శాఖ ఇస్తోంది. దాని వల్ల కలిగే ప్రయోజనమేంటి
- మెస్సీకి ఇచ్చే మొత్తంతోపాటు ఆయన వ్యక్తిగత భద్రత సిబ్బందికి వసతి, విమాన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తున్నది. అంతా కలిపి రూ.వంద కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది.
- సింగరేణి, పర్యాటక, క్రీడల శాఖల నుంచి నిధులను మెస్సీ టూర్ కు మళ్లించినట్టు సమాచారం. ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో ఈ మూడు శాఖలకు కలిగే ప్రయోజనమేంటి
- దేశంలోనే అత్యుత్తమ పది క్రికెట్ గ్రౌండ్లలో ఒకటైన ఉప్పల్ స్టేడియానికి ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో తూట్లు పొడుస్తున్నారు.
- ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్ క్రికెట్ గ్రౌండును ఫుట్ బాల్ గ్రౌండుగా మార్చాలి. మ్యాచ్ ముగిసాక మళ్లీ దాన్ని క్రికెట్ గ్రౌండుగా మార్చాలి. దీని కోసం రూ.10 కోట్ల వరకు ఖర్చు కావచ్చుట. మరి ఇదంతా దుబారా కాదా, దీని వల్ల ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ నాణ్యత దెబ్బతినదా
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సింగరేణి శాఖను సీఎం రేవంత్ టీమ్ కు స్పాన్సరుగా ఉండడానికి ఎందుకు అంగీకరించారో చెప్పాలి.
- సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూర్తిగా సరెండర్ అయ్యారు. భట్టి ఆర్థిక శాఖ బిల్లుల క్లియరెన్సుకు 30 శాతం కమిషన్లు తీసుకుంటున్నా సీఎం పట్టించుకోవడం లేదు. అందుకే ఇపుడు సీఎం రేవంత్ ఫుట్ బాల్ సరదా కోసం డిప్యూటీ సీఎం తన సింగరేణి శాఖ ద్వారా పూర్తిగా సహకరిస్తున్నారు
- రేవంత్ రెడ్డి కాలేజీ రోజుల్లో ఫుట్ బాల్ ఆడేవారట. అప్పటి సరదా తీర్చుకోవడం కోసం ఇపుడు మెస్సీతో రాష్ట్ర ప్రభుత్వ సొమ్ముతో ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడుతున్నారు.
- ఒక గంటన్నర మ్యాచ్ కోసం సీఎం ముందుగా ప్రాక్టీస్ చేసుకోవడానికి మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ఏకంగా ఫుట్ బాల్ గ్రౌండును ఏర్పాటు చేశారు.
- ఇందుకోసం రూ.ఐదు కోట్లు ఖర్చు చేశారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి.
- రూ.వంద కోట్ల ప్రజాధనంతో నీ ఫుట్ బాల్ సరదా తీర్చుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ... ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారు. గుర్తుంచుకో
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగానే ఈ ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ అని సిగ్గులేకుండా చెప్తున్న మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఈ ఫుట్ బాల్ మ్యాచ్ తో తెలంగాణ ఎలా రైజింగ్ అవుతుందో చెప్పాలి.
- గ్లోబల్ సమ్మిట్ జరిగింది డిసెంబరు 8,9 తేదీల్లో. ఆ సమ్మిట్ ముగిసిన నాలుగు రోజులకు ఈ ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహిస్తూ, ఈ మ్యాచ్ సమ్మిట్ లో భాగమని చెప్పేందుకు మంత్రులకు సిగ్గుండాలి. అసలు గ్లోబల్ సమ్మిట్ ప్లానింగులో ఈ ఫుట్ బాల్ మ్యాచ్ లేనే లేదు.
- అసలు రేవంత్ సర్కార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న విషయం ఈ ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సీకి తెలుసా
- కేరళ ప్రభుత్వం ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించడం తమ వల్ల కాదని నిరాకరిస్తే, మెస్సీ ఇండియా టూర్ ను ప్లాన్ చేసిన ఈవెంట్ ఆర్గనైజేషన్ సీఎం రేవంత్ రెడ్డిని ముంబైలో కలిసి తెలంగాణలో నిర్వహించాలని కోరారు.
- కేంద్ర మాజీ మంత్రి సుశీల్ కుమార్ షిండే మనవరాలి పెళ్లి కోసం సీఎం రేవంత్ రెడ్డి అక్టోబరు 31న ముంబై వెళ్లినపుడు అక్కడ ఫుట్ బాల్ మ్యాచ్ ఈవెంట్ ఆర్గనైజర్లు కలిశారు. అంటే హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ పెట్టాలనేది నెల రోజుల క్రితం డిసైడ్ అయింది.
- కానీ గ్లోబల్ సమ్మిట్ మూడు నెలల క్రితం డిసైండ్ అయింది. మరి వాస్తవాలు ఇలా ఉంటే సీఎం, మంతులు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఫుట్ బాల్ మ్యాచ్ అనడం సిగ్గుచేటు.
- సీఎం రేవంత్ తన సరదా కోసం ఫుట్ బాల్ ఆడుకునేట్టయితే, అందుకు స్పాన్సర్లను చూసుకోవాలి. కానీ సర్కార్ సొమ్ముతో ఫుట్ బాల్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమే.
- బీఆర్ఎస్ సర్కార్ ఈ కార్ రేసింగ్ ఈవెంట్ ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందంటున్న రేవంత్ సర్కార్ ... మరి ఇపుడు ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం కాదా. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి శిక్షార్హుడు కాదా
- ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహణ కోసం ప్రజాధనం ఖర్చు చేయడంపై క్యాబినెటు భేటీలో చర్చ జరిగిందా. మరి రూ.వంద కోట్లకు పైగా జనం సొమ్మును ఖర్చు చేస్తున్నపుడు క్యాబినెట్ అనుమతి అవసరం లేదా
- మేం లేవనెత్తిన ఈ ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పిన తర్వాతనే ఫుట్ బాల్ మ్యాచ్ ఆడాలి. లేదంటే ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కు వ్యతిరేకంగా బిజెపి నిరసన కార్యక్రమాలు చేపడుతుంది.
- ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా రేపు హైదరాబాద్ రెడ్ హిల్స్ లోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు.

# యువత రాజకీయాల్లోకి వచ్చి దేశ ప్రగతికి పాటుపడాలి

- అవకాశవాద, వారసత్వ రాజకీయాలతోనే దేశానికే ప్రమాదకరం
- నేషన్ పీపుల్స్ పార్టీ ఏపీ, తెలంగాణ కోఆర్డినేటర్ గవ్వల భరత్ కుమార్
- ఎన్పీపీ యూత్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీలకు ఘనంగా స్వాగతం
- భరత్ నేతృత్వంలో ర్యాలీ జాతీయ నాయకులకు భారీ సన్మానం







**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:**
దేశంలోని యువత రాజకీయాల్లోకి వచ్చి దేశ ప్రగతికి పాటుపడాలని నేషన్ పీపుల్స్ పార్టీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ గవ్వల భరత్ కుమార్ పిలుపునిచ్చారు. అవకాశవాద, వారసత్వ రాజకీయాలతోనే ఈ దేశానికి ప్రమాదకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దేశ ప్రగతి కోసం పాటుపడే ప్రతి యువతీ యువకుడు రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవ చేయాలని సూచించారు. నేషనల్ పీపుల్స్ పార్టీ జాతీయ యూత్ ప్రెసిడెంట్ నిక్కీ నాన్గహలా, పార్టీ నేషనల్ సెక్రటరీ(ఆర్గనైజేషన్), అరుణాచల్ మాజీ హోంశాఖ మంత్రి పక్నా బాగే బుధవారం హైదరాబాదులో పర్యటించగా, వారికి గవ్వల భరత్ నేతృత్వంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, సాంప్రదాయ డప్పు చప్పుల్లతో వారికి బ్రహ్మరథం పట్టారు. రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టు నుంచి బాగ్ లింగం పల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సభకు తీసుకువచ్చారు. ఈ సమావేశం గవ్వల భరత్ నేతృత్వంలో జరిగింది. సన్మాన కార్యక్రమం ముగిసిన తర్వాత భరత్ సభికులను ఉద్దేశించి మాట్లాడారు. బడుగు, బలహీనవవర్గాలకు చెందిన తాను నేడు ఇక్కడ నిలబడి, మన తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దే యువతతో మాట్లాడటం తనకెంతో గర్వంగా ఉందన్నారు. యావత్ దేశవ్యాప్తంగా తిరుగులేని నాయకుడిగా పీ.ఏ. సంగ్మా జాతీయ స్థాయిలో ఎదిగారని, అటువంటి మహనీయుడు పెట్టిన పార్టీకి తాను రెండు తెలుగు రాష్ట్రాల్లో నాయకత్వం వహించడం హర్షణీయం అన్నారు. మహనీయుడు పీ.ఏ సంగ్మా సేవలను స్మరించడానికి మనమందమున్నారని తెలిపారు. ఆయన గిరిజనులకైనా, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాన్నే అంకితం చేశారన్నారు. వాస్తవానికి ఈ రోజు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవమని, మన సమాజంలోని ప్రతి వ్యక్తి గౌరవంగా, న్యాయమైన హక్కుల కోసం నిలబడే రోజు అని గుర్తు చేశారు. అయితే, ఈ సమానత్వం కేవలం మాటల్లో ఆగిపోవద్దన్నారు. ప్రతి మనిషి హక్కులు సాధించే వరకు%ెా% మనమంతా ఉద్యమం చేయాలని అన్నారు. మార్పు తరంగంగా మారాలని సూచించారు. కాగా, ఈరోజు సమానత్వం ఎందుకింత ముఖ్యమయ్యిందంటే, యువతను భవిష్యత్తు నాయకులుగా కాకుండా కేవలం ఓటు బ్యాంకులుగా దేశంలోని అన్ని పార్టీలు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ నేషనల్ పీపుల్స్ పార్టీ ఆ దృష్టికోణాన్ని తిరస్కరిస్తున్నట్టు వివరించారు. విద్యా, వైద్య రంగాల్లో ఫీజుల నియంత్రణ, ఉద్యోగులకు సమయానికి రిటైర్మెంట్, ఆరోగ్య ప్రయోజనాలు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు రిటైర్మెంట్ భద్రత, పోలీసులకు సముచిత పని గంటలు, రైతులకు అగ్రికేర్ సపోర్ట్ కేంద్రాలు, ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి డీఏ, పీఆర్సీ, మండల స్థాయిలో పేదలకు ఉచిత న్యాయ సలహాల సాయం, కాంట్రాక్ట్ ఉద్యోగుల భద్రత, ప్రైవేట్ ఉద్యోగుల జీతాలు, పని గంటలు, ఒత్తిడి సమస్యల పరిష్కారం కావాల్సిన అవసరం ఉందన్నారు.

## మేఘలయ సీఎం కాన్రాడ్ సంగ్మా ఒక గొప్ప నేత: గవ్వల భరత్ కుమార్

మనకి ఒక గొప్ప నాయకుడుగా మేఘలయ సీఎం కాన్రాడ్ సంగ్మా దొరికారని నేషన్ పీపుల్స్ పార్టీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ గవ్వల భరత్ కుమార్ అన్నారు. ఆయన నిజాయితీ, ధైర్యం, ప్రజల కోసం పనిచేసే మనస్తత్వం మన అందరికీ ఒక గొప్ప ఉదాహరణ అని స్పష్టం చేశారు. ఎన్నాళ్లుగానో అన్యాయం చూస్తున్నామని, అయితే నేడు మన భవిష్యత్తు కోసం యువతే లేవాలని అన్నారు. ఇది మేలుకొలుపు... నేషనల్ పీపుల్స్ పార్టీతో కలిసి నడిచి... మనకు నిజమైన రాజకీయాలు, నిజమైన మార్పు, నిజమైన నాయకత్వం ప్రారంభమవుతుందన్నారు. యువత కేంద్రీక్రుత సమాజాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అయితే, మన చుట్టూ సమస్యలు ఎన్నో ఉన్నాయని, కాని వాటిని చెప్పడానికి యువతకు ఒక వేదిక లేదని... అయితే, ఆ వేదిక నేషనల్ పీపుల్స్ పార్టీ అని గుర్తు చేశారు. మన భవిష్యత్తు మనమే రూపుదిద్దడానికి సిద్ధంగా ఉండాలని... ఎందుకంటే – "లేచి నిలబడే సమయం వచ్చిందని.. మన కోసం మనం సమరం చేసే సమయం వచ్చిందన్నారు. ఎందుకంటే, ప్రజలు.. యువత అన్ని కోణాల్లో ఆలోచించాలన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి సందర్శకులు

- రెండోరోజున పెద్దఎత్తున తరలిరాక



**హైదరాబాద్,డిసెంబర్11( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లు, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను గురువారం కూడా పెద్ద ఎత్తున సాధారణ ప్రజలు, విద్యార్థులు సందర్శించారు. ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ఈ స్టాళ్లను దర్శించడానికి బారులు తీరారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమాలు 'డిస్కవర్ తెలంగాణ: కల్చరల్ హెరిటేజ్ అండ్ నెక్స్ట్ జెన్ టూరిజం' అనే అద్భుతమైన సదస్సుతో ప్రారంభమైంది. వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ చరిత్ర, మ్యూజియం సంస్కృతి, పర్యాటక అభివృద్ధి, ఆహార సంస్కృతి తదితర విభిన్న కోణాల్లో విలువైన విశ్లేషణలను ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయిలో ఒక సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలను వీరు వివరించారు. ఈ సదస్సులో డా. మామిడి హరి కృష్ణ, బిరద్ రాజారామ్, పి. పద్మావతి, గోపీ బైల్లుప్పాల లు పాల్గొని మాట్లాడారు. అనంతరం, తెలంగాణ రైజింగ్- ఎంపవరింగ్ ఆల్, గ్రోవింగ్ టుగెదర్ అనే సదస్సులో ప్రముఖులు విద్యార్థులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని మరియు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలపై క్లుప్తంగా వివరించారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పెస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్, కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

# సంపాదకీయం.. ఎన్నికల సంస్కరణలపై చిత్తశుద్ధిలేని చర్చ !



పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ కాస్తా అసలు విషయాలను పక్కదారి పట్టించేలా ఉంది. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. ఇంటాబయటా ఆయన అదే పాట పాడుతున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. ఎన్నికల సంస్కరణలపై చరచ అంటూ తమ అనుకూలంగా లేని విషయాలపై పార్లమెంటులో చర్చిస్తున్నారు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుం టున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. దీనికోసమే అందరి ఆరాటంగా ఉంది. ఇందులో ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నియంతలుగా మారుతున్నారు. అసలు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్ల తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల కు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే అవకాశం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్ధత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియపై రాజీవ్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, లెఫ్ట్ పార్టీలు ఎందుకు అభ్యంతరం చెబుతున్నాయో చెప్పాలి. నిజమైన ఓటర్లే జాబితాలో ఉండాలనే దానిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో జాతికి తెలియ చేయాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని చెబుతున్న మాటల్లో కూడా నిజం లేదు. ప్రజలు తక్కువ అంచనా వేయడం సరికాదు. ఓటుహక్కు నిరాకరణకు గురైనవారిలో ఎవరున్నా వారి పేర్లు బయటపెట్టి చూపగలగాలి. అలా చేయకుండా సర్ ప్రక్రియను వ్యతిరేకించడం సరికాదు. పార్లమెంటులో 'ఎన్నికల సంస్కరణల'పై చర్చ తలాతోకా లేకుండా సాగింది. ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేత అవుతాడు. అలాంటి సమయంలో దొంగ ఓటర్లంతా ఓటేస్తే..తద్వారా ఎన్నికైన వారంతా ప్రజా ప్రతినిధులు ఎలా అవుతార్నదే ప్రశ్న. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ ప్రధానంగా చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. నిజానికి ఎన్నికల 'సంస్కరణల' గురించి కాకుండా ప్రస్తుత పాలకులు, విపక్షాలు కలసి తమకు అనుకూలంగా ఉండే విషయాలనే ప్రస్తావిస్తున్నారు. దానిపైనే చర్చిస్తున్నారు. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ఎన్నికలలో అక్రమాలు భారత్‌కే పరిమితం కాలేదు. ఎన్నికల నిర్వహణ అమలు చేస్తున్న అన్ని దేశాల్లో ఈ జాడ్యం ఉంది. ఉన్న నియమాలను నిరంకుశ పాలకులు తమకు అనుకూలంగా మార్చుకోవడమనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నది. నియంతలు తమ ఇష్టారాజ్యంగా ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూనే వస్తున్నారు. తమకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని చూపడానికి దొంగ ఓట్లతో సాయం పొందుతున్నారు. రాజ్యాంగ సంస్థను తమకు అనుకూలంగా మార్చు కుంటున్నారు. ఎన్నికల నియమాలు పూర్తిగా తమకు అనుకూలంగా ఉండేలా చేస్తున్నారు. అందువల్ల మొదట నియమ నిబంధనలు మార్చాల్సి ఉంది. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది. జాస్వామ్య వ్యవస్థను క్రమంగా నిరంకుశత్వం వైపు మళ్లించకుండా అడ్డుకోగలుగుతాం. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నాయకులకు కాల పరిమితి ఉంటే అవినీతికి అంతగా ఆస్కారం ఉండదు. అందువల్ల ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను గుర్తించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయాలి. అంతేగాకుండా ఓటు వేయమన్నది బాధ్యత కూడా కావాలి. కావాలని ఓటేయని వారినిశిక్షించే పరిస్థితి కూడా ఉండాలి. ఇవన్నీ సాధ్యమైతేనే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడగలదు.

## బంగారం, వెండి ధరల దూకుడు

**- రెండు లక్షలకు చేరువలో కిలో వెండి**




**న్యూఢిల్లీ,డిసెంబర్11( వెలుతురు):**
దేశీయంగా బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. వెండి దూకుడు మామూలుగా లేదు. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళు తోంది.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి ధరలు పెరిగాయి. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా రేట్లలో కోత ఉన్నప్పటికీ.. భవిష్యత్ వడ్డీ రేట్ల కోతపై అనిశ్చితి కొనసాగుతోంది. దీంతో బంగారం ధరలు స్వల్ప మొత్తంలో పెరగ్గా.. వెండి మాత్రం సరికొత్త గరిష్ఠాలను తాకింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్‌గోల్డ్ ఔన్సు 4,216 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో గురువారం మధ్యాహ్నం నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,19,350 పలుకుతోంది. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళుతోంది.

## నరసాపురం వరకు వందేభారత్ పొడిగింపు

**- 15 నుంచి జనవరి 11 వరకు అమలు**



**చెన్నై,డిసెంబర్11( వెలుతురు):**
చెన్నై సెంట్రల్-విజయవాడ మధ్య నడుపుతున్న వందే భారత్ రైళ్లను పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వరకు తాత్కాలికంగా పొడిగించారు. ఈ మేరకు దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో... నెం.20677 చెన్నై సెంట్రల్-నరసాపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15 నుంచి జనవరి 11వ తేది వరకు చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయల్దేరి 7.05 గంటలకు రేణిగుంట, 8.29 గంటలకు నెల్లూరు, 9.43 గంటలకు ఒంగోలు, 11.08 గంటలకు విజయవాడ(÷ఎతితీజాజీలిజీటజీ), మధ్యాహ్నం 12.29 గుడివాడ, 1.14 గంటలకు భీమవరం టౌన్, 2.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది. మరుమార్గంలో, నెం.20678 నరసాపురం-చెన్నై సెంట్రల్ వందే భారత్ ఈ నెల 17 నుంచి జనవరి 11వ తేది వరకు నరసాపురం(ఔజీసజీబజూబీసజీప)లో మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి 3.19 గంటలకు భీమవరం టౌన్, సాయంత్రం 4.04 గంటలకు గుడివాడ, 4.50 గంటలకు విజయవాడ, 6.29 గంటలకు ఒంగోలు, రాత్రి 7.39 గంటలకు నెల్లూరు, 9.50 గంటలకు రేణిగుంట, 11.45 గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుందని దక్షిణ రైల్వే తెలిపింది.

## గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ భేటీ

**- కెనడియన్ పెట్టుబడులపై చర్చ**







**అమరావతి,డిసెంబర్11( వెలుతురు):**
కెనడియన్ పెట్టుబడులకు సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో ముందుకెళ్తొందని తెలిపారు. ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని కోరారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గత 18నెలల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వివరించారు. 1053 కిలోమీటర్ల సుదూర తీర ప్రాంతం, సువిశాలమైన రోడ్లు, రైలు మార్గాలు, ఆరు ఆపరేషన్ పోర్టులు, ఆరు ఎయిర్ పోర్టులతో విస్తృతమైన కనెక్టివిటీ కలిగి ఉందని తెలిపారు. మరో ఆరునెలల్లో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్టుతోపాటు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి గ్లోబల్ సంస్థలు ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. టీసీఎస్ కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ల రాకతో విశాఖపట్నం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఆంధప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని చెప్పుకొచ్చారు. ఏపీలో పెట్టుబడులకు కెనడియన్ పెట్టుబడిదారులను ప్రోత్సహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఒట్టావాలో పనిచేస్తున్న తమ సంస్థ కెనడాలోని పారిశ్రామిక సంస్థల సీఈవోలు, వ్యాపారవేత్తలతో దేశ ఆర్థికవ్యవస్థ, పోటీతత్వం, గ్లోబల్ స్థాయి ప్రతిష్ఠను బలోపేతం చేయడానికి కృషిచేస్తోందని బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్ తెలిపారు. ఇంధనం, ఆర్థిక, సాంకేతికత, తయారీ వంటి విభిన్న రంగాల నుంచి 150కు పైగా సంస్థల ప్రతినిధులు బీసీసీలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. సంస్థలన్నీ కలిపి 1.7 మిలియన్ కెనడియన్లకు ఉపాధి కల్పించడమేగాక దేశ జీడీపీలో గణనీయమైన వాటా కలిగి ఉందని చెప్పుకొచ్చారు. కృత్రిమ మేథస్సు వినియోగం, సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ ఆధారిత ఉత్పాదకతలను ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. క్లీన్ టెక్నాలజీ, కార్బన్ ప్రైసింగ్ ఫ్రేమ్ వర్క్, సుస్థిర వనరుల అభివృద్ధికి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఆంధప్రదేశ్‌లో కెనడియన్ సంస్థల పెట్టుబడులకు తమవంతు సహకారం అందిస్తామని గోల్డి హైదర్ పేర్కొన్నారు.

## భవానీ భక్తులతో ఇంద్రకీలాద్రి కిటకిట

**- దీక్షల విరమణకు భారీగా చేసుకున్న భక్తులు**



**విజయవాడ,డిసెంబర్11( వెలుతురు):**
విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం భవానీ భక్తులతో కిటకిటలాడింది. భవాని దీక్ష విరమణలు గురువారం నుంచి 5 రోజులపాటు కొనసాగనున్నాయి. దీంతో వారంతా భారీగా తరలివస్తున్నారు. ఇంద్రకీలాద్రిలో 11వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు భవానీ దీక్షా విరమణలు ఉండటంతో దేవస్థానం పాలక మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అగ్ని ప్రతిష్ఠాపనతో ఇరుముడులు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. హోమ గుండాలను దుర్గగుడి ఈవో, చైర్మన్, ఆలయ స్థానాచారి వెలిగించారు. జై దుర్గా.. జై జై దుర్గా నామస్మరణతో మార్మోగుతోంది ఇంద్రకీలాద్రి. ఈ సందర్భంగా ఆలయ ఈవో శీనా నాయక్, చైర్మన్ బొర్రాగాంధీ మీడియాతో మాట్లాడారు. భవానిల దీక్ష విరమణ సందర్భంగా.. ఇరుముడిని సమర్పించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఏడాది భవానీల సంఖ్య పెరుగుతోందని వివరించారు. ఇరుముడలను సమర్పించడానికి మూడు హోమగుండాలను ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. 41 రోజులపాటు నియమ నిబంధనలు పాటిస్తూ భవానీలు మాలధారణ చేశారని తెలిపారు. భవాని భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు, వెయిటింగ్ హాల్స్, అదనపు పార్కింగ్, 19 ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎపీ నలుమూలల నుంచి 7 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పుకొచ్చారు. లక్షలాదిగా తరలివచ్చే భవానీలకు తాగునీరు, ప్రసాదం కొరత లేకుండా అందించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. 950 మంది క్షురకులు 4,000 మంది పోలీసు సిబ్బంది, 370కు పైగా సీసీ కెమెరాలతో భద్రతను పటిష్ఠం చేశామని పేర్కొన్నారు. అన్ని అర్జిత సేవలు డిసెంబర్ 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిలిపివేశామని తెలిపారు. గిరి ప్రదక్షిణ మార్గంపై వివరాలను అందించే భవానీ దీక్ష 2025 మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. 9 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. భక్తులకు ఎప్పటిక ప్పుడు మానిటరింగ్ చేసే విధంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని అన్నారు. సామాన్య భక్తుడికి పెద్దపీఠం వేశామని .. భవానీల కోసం ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## అనంతపురం జిల్లాలో దారుణం

**- నలుగురు ఇంటర్ విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం**

**- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు..పరిస్థితి విషమం**

**అనంతపురం,డిసెంబర్11( వెలుతురు):**
అనంతపురం జిల్లాలో దారుణం జరిగింది. కేఎస్ఆర్ జూనియర్ కాలేజీలో నలుగురు బాలికలు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. నలుగురు విద్యార్థినులు వాస్మోల్ తాగి ఆత్మహత్యయత్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నగరంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాలలో తాడిపత్రి మండలానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు చదువుతున్నారు. విద్యార్థినుల గురించి తల్లిదండ్రులకు వార్డెన్ వసంత ఫిర్యాదు చేశారు. దీంతో విద్యార్థినులు భయపడి ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయం గమనించిన వార్డెన్ వెంటనే వారిని చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఎమర్జెన్సీ వార్డులో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బాలికల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకుని ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు విద్యార్థినుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు. బాలికల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అయితే, ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు కుటుంబ సభ్యులు. ఈ ఘటనతో మిగతా విద్యార్థినులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## ఆరుట్ల గ్రామంలో సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి సపవట్ లలిత ప్రచారం



**మంచాల వెలుతురు డిసెంబర్ 11:**
మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆరుట్ల గ్రామంలో సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి సపవట్ లలిత పాండు నాయక్ గ్రామంలోని అన్ని వార్డులు తిరుగుతూ గడపగడపకు వెళ్లి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచిగా గెలిపించాలని ప్రజలను కోరారు ఈ సందర్భంగా సర్పం చ్ అభ్యర్థి సపవట్ లలిత పాండు నాయక్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ అని అన్నారు ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై పోరాడి సమ స్యలు పరిష్కరించే ఏకైక పార్టీ సిపి ఎం పార్టీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఆరుట్ల గ్రామ ప్రజలు నన్ను ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైన అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానుగ్రామం అభివృద్ధి కోసం పాటుపడతా ను అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పుల్లగళ్ళ గోపాల్ జోగు శేఖర్ అశోక్ ఆనపాటి గణేష్ మహిళల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలైన సర్పంచ్ మరియు వార్డు మెంబర్లుగా గెలుపొందిన బీసీలకు అభినందనలు.

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:**
గురువారం రోజున జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన బిసి సర్పంచి మరియు వార్డు మెంబర్లకు బీసీ జేఏసీ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈరోజు సర్పంచ్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున జనరల్ స్థానాల్లో కూడా బీసీలు సర్పంచ్ లుగా గెలుపొందడం బీసీల రాజ్యాధికారానికి పునాదిలాంటిది అని లింగంగౌడ్ అన్నారు.ఇదే ఐక్యతను బీసీలు చాటి ఎంపీటీసీ,జడ్పిటిసి మరియు ఎమ్మెల్యే ఎంపీ స్థానాలు కూడా గెలవాలన్నారు.



గురువారం రోజున డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జన్మదిన సందర్భంగా డివిజన్ లోని వివిధ బస్తీలలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు బస్తివాసులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:




## ప్రతి పౌరుడు సమాజ సేవ చేయాలి

**-డా., పెండెం కృష్ణ కుమార్**



**రంగారెడ్డి జిల్లా వెలుతురు డిసెంబర్ 11:**
గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, విభిన్న పాత్రాభినయ కళాకారులు, 400 పాత్రల నటులు, పర్యావరణవేత్త, రచయిత, సోషల్ వర్కర్ డా., పెండెం కృష్ణ కుమార్ ఎల్బీనగర్, కొత్తపేట, దిల్సుక్ నగర్, కోటి మొదలగు రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతంలలో రోడ్లపై చలితో బాధపడుతూ రోడ్లపై నిద్రిస్తున్న నిరాశ్రయులకు బ్లాంకెట్లను ఉచితం గా తన స్వంత నిధులతో అందించడం జరిగింది. కృష్ణ కుమార్ ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలతో పాటు చలి తీవ్రత తట్టుకోవాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం బ్లాంకెట్లను పంచడం మరియు పర్యావరణంలో భాగంగా ఇప్పటికే లక్ష సంచులకు పైగా ఉచితంగా అందజేయడం, రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, మూగ, చెవిటి,అంద, వికలాంగులకు, మానసిక వికలాంగులకు చాక్ పీస్ మిషన్ లు, క్యాండిల్ తయారీ మిషన్లు, బ్రెయిలీ స్లేట్స్, మ్యాథ్ స్లేట్స్, వాకింగ్ స్టిక్స్, ఒకేషనల్ కోర్సు సంబంధించిన యంత్రములు ఎన్నో డిజేబుల్ సంబంధించిన సామాగ్రిని అందించారు. అనాధాశ్రమంలో వృద్ధాశ్రమలలో వారికి అవసరమయ్యే వంట సామాగ్రిని , గ్రాసరి సామగ్రి అందజేయడం , అన్న దానాలు, మెడిసిన్స్ అందించడము, అనాధ ఆశ్రమంలో పుట్టినరోజు జరుపుకొని వారికి అవసరమైన వస్తువులు అందించడం మరియు ఎన్నో పాఠశాలలో విద్యార్థులకు అవసరం అయ్యే వస్తువులను టేబుల్స్, చైర్స్, వాల్ క్లాక్స్, జాతీయ నాయకుల చిత్రపటాలు, నోట్ బుక్స్, ఎగ్జామ్ పాడ్స్, స్కూల్ బ్యాగ్స్, కంపాక్స్ బాక్స్, ఆట వస్తువులు, క్రీడా మెటీరియల్ , ప్లేట్లు, గ్లాసులు, మెడికల్ కిట్స్, ఇండియా మ్యాపులు, వరల్డ్ మ్యాప్ లు తెలంగాణ మ్యాప్ లు, మాస్కులు శానిటైజర్లు, ఆహార పదార్థాలు, దేశ భక్తి పెంపొందించడానికి అవసరమగు సామాగ్రి తన స్వంత నిధులతో గత 33 సంవత్సరం లు గా అందజేస్తూ ఉన్నారు.



## ఆరుట్ల గ్రామంలో బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్ కు మద్దతుగా ప్రచారం

**- సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్ ను వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలి**
**- మంచాల సహకార సంఘం మాజీ చైర్మన్ ముద్దు సికిందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్**

**మంచాల వెలుతురు డిసెంబర్ 11:**
మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆరుట్ల గ్రామంలో బిజెపి బలపరిచిన బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్ 5వ వార్డు అభ్యర్థి మంద మాధవి మోహన్ రెడ్డి కి11వ వార్డు మొర్రి పద్మ ఐలయ్యకు ప్రచారం నిర్వహించారు ఈసందర్భంగా మంచాల సహకార బ్యాంకు మాజీ చైర్మన్ ముద్దు సికిందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ సర్పంచ్ అభ్యర్థి శోభ కుమార్ మాట్లాడుతూ 5వ వార్డు అభ్యర్థి గుర్తు స్టూల్ గుర్తు నాగుర్తు కత్తెర గుర్తుకు. 11వ వార్డు మొర్రి పద్మ ఐలయ్య గుర్తు గ్యాస్ స్టవ్ గుర్తుకు వేసి గెలిపించాలని అన్నారు ప్రజలు మమ్మల్ని ఆదరించి సర్పంచిగా వార్డు సభ్యులుగా గెలిపిస్తే గ్రామాన్ని అన్నిరకాలుగా మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తాం గ్రామానికి ఒక సేవకుడిలా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీ పీ మంకుఇందిర,సహకార బ్యాంక్ డైరెక్టర్ కొంగర జానార్దన్ రెడ్డి బిఆర్ ఎస్ పార్టీ బిజెపి నాయకులు మాదుగుల కృష్ణ గౌడ్ చిందం రఘుపతి ఎండి జానీపాషా మంకు వినోద్ పాండాల జంగయ్యగౌడ్,మెండు వెంకటరెడ్డి చిందం జంగయ్య మహమ్మద్ అబ్బు మొర్రి శ్రీశైలం తదితరులు పాల్గొన్నా రు



ఆరుట్ల 5వ వార్డులో ప్రచారం చేస్తున్న బిజెపి బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్



ఆరుట్ల 11వ వార్డులో ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ వార్డు అభ్యర్థి మొర్రి పద్మ ఐలయ్య

## ఆరుట్లలో కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు సభ్యుడు మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ ప్రచారం

**- సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిని వార్డు సభ్యులను గెలిపిస్తే గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం**
**- సర్పంచ్ అభ్యర్థి మానిపాటి అనిత వెంకటేష్ 2 వ వార్డు సభ్యుడు మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్**

**మంచాల వెలుతురు డిసెంబర్ 11:**
మంచాల మండలం సర్పంచ్ ఎన్నిక ల్లో భాగంగా ఆరుట్ల గ్రామంలోని 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ నాగుర్తు గ్యాస్ స్టవ్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలనిఅలాగే సర్పంచ్ గుర్తు ఉంగరం గుర్తుపై వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి అ నిత వెంకటేష్ గ్రామంలోని అన్నివా ర్డులో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ వా ర్డు సభ్యులను గెలిపించాలని అన్నా రు సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మానిపాటి అనిత వెంకటేష్ మాట్లాడు తూనన్ను ఆదరించి ఆరుట్ల గ్రామప్ర జలు భారీ మెజార్టీతో సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగాపూ ర్తిస్థాయిలోఅభివృద్ధి చేస్తానుఅన్నా రు కార్యక్రమంలో 5వ వార్డు అభ్యర్థి సుంకరి వాణి ప్రవీణ్ గౌడ్ 6వ వార్డు అభ్యర్థి చెన్నగోని శంకర్ ముదిరాజ్ మాజీ వార్డ్ మెంబర్ ఎన్నుదులసప్న సురేష్ ఎన్నుదుల మహేష్ ఆమంచ జగన్ పాండాల శ్రీనివాస్ గౌడ్ ఎన్ను దుల మధు నూతనగంటి సైదులు తవిటి నరసింహ ముదిరాజ్ అంత టి కృష్ణగౌడ్ మహిళలు మహమ్మ ద్,షబానా ఉమా వెంకటమ్మ యాద మ్మ వనిత తదితరులుపాల్గొన్నారు



ఆరుట్ల గ్రామంలో 4వ వార్డు లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి అనిత వెంకటేష్



ఆరుట్ల 12వ వార్డు లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్

## తెలంగాణ పాఠ్యపుస్తక ముద్రణాలయంలో పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- సిఐటియు డిమాండ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:**
తెలంగాణ పాఠ్యపుస్తక ముద్రణాలయంలో ఉద్యోగుల సమస్యలపై సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ( సిఐటియు) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించాము. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్ గారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ప్రమోషన్లు పూర్తి చేయాలన్నారు. వెల్డర్ బ్లాక్ స్మిత్ పోస్టులు గత 12 సంవత్సరాల నుంచి భర్తీ చేయడం లేదని విమర్శించారు. ఫైర్ మాన్ సీనియర్ ఎలక్ట్రీషియన్ పోస్టులు గత నాలుగు సంవత్సరాల నుంచి భర్తీ చేయడం లేదు. కార్పెంటర్ గత ఏడు సంవత్సరాల నుంచి పెండింగ్ లోనే ఉన్నాయి అన్నారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఉన్నప్పటికీ మెడికల్ బిల్లులు రియంబర్స్మెంట్ ఇవ్వటానికి సంవత్సరాలు వేచి చూడాల్సి వస్తుందని విమర్శించారు. సరెండర్ షిప్ లో రెండు సంవత్సరాల నుండి 30 మందికి పెండింగ్లో ఉన్నాయన్నారు. ఉద్యోగులకు కనీసంగా ఇవ్వాల్సిన సబ్బులు, డ్రెస్సులు, బ్రెడ్స్ గత పది సంవత్సరాల నుంచి ఇవ్వడం లేదని అన్నారు. చనిపోయిన కార్మిక కుటుంబాలకు జిపిఎఫ్ డబ్బులు గత ఐదు సంవత్సరాల నుంచి అందించడం లేదు అని కార్మికులు వాపోయారు అన్నారు. 2004 సంవత్సరం తర్వాత చేరిన ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటి గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిఐటియు అధ్యక్షులు ఎం . దశరథ్. అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఆర్ ఈశ్వరయ్య జనరల్ సెక్రెటరీ ఎమ్ శ్రీరామ్ సిఐటియు నాయకులు శ్రీనివాస్, ట్రెజరర్ వాసు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 11 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోస్కె సురేష్ అన్నారు. గ్రామంలో తాగునీటి మౌలిక సదుపాయాలు, రోడ్డు, నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తానని చెప్పారు. గురువారం గ్రామంలోని వివిధ వార్డులలో తన మద్దతు దారులతో కలిసి కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుపుతానని చెప్పారు.








## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 11 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండలంలో అనంత సాగర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అనంతసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ధన్నారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తాగునీటి మౌలిక సదుపాయాలు, రోడ్డు, నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తానని చెప్పారు గురువారం గ్రామంలోని వివిధ వార్డులలో కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా బేగరి నీలయ్య, గడ్డం లక్ష్మణ్, లోకేష్ రెడ్డి, ఉప్పరి శ్రీను, తమ మద్దతు దారులతో కలిసి సర్పంచ్ అభ్యర్థి గన్నారం శ్రీనివాస్ రెడ్డి గ్రామంలో ప్రచారం నిర్వహించారు.




## సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**గుండాల డిసెంబర్ 11(వెలుతురు):**
గుండాల మండలం గంగాపురం గ్రామంలో ఇటీవల మరణించిన గొల్లపల్లి సురేష్ తండ్రి నరసయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి, ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఖాళీ అంజనేయులు, మంజుల, దార సైదులు, దూదిగాని నాగరాజు, అల్వాల వెంకన్న, చంద్రగిరి వెంకన్న, రమేష్, విక్రమ్ , శేఖర్, ఎల్లయ్య, అంజయ్య, స్వామి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను ఆశీర్వదించండి గ్రామ రుణాన్ని తీర్చుకుంటా



**గుండాల డిసెంబర్ 11 (వెలుతురు):**
గుండాల మండలం మరిపడిగా గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గూడెపు కుమార్ నీ మీ ముందుకు వస్తున్నాను గ్రామలో అహర్నిశం శ్రమించి మరిపడిగా గ్రామ ప్రజలకు సేవ చేస్తా.
ప్రధాన హామీలు:
- గ్రంథాలయ ఏర్పాటు
- బస్సు సౌకర్యం మునపటిలాగా ఏర్పాటు చేస్తా
- రోడ్డుసమస్యపరిష్కారం (ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో)
- నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం
- మరిపడిగా సీతారాంపూర్ మధ్య వాగులో బ్రిడ్జి నిర్మాణానికి కృషి
- అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- నూతన వాటర్ ప్లాంట్ఏర్పాటు

మీ ఆశీస్సులతో గ్రామ రుణం తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మీ బిడ్డగా గెలిపించండి, గ్రామనికి ఎమ్మెల్యే గారి సహకారంతో భారీగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. అని అన్నారు.

## పట్టుబట్టి మా ఊరికి బస్సు కావాలి అన్ని నేరుగా డిపో కి పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి



**బీబీనగర్ వెలుతురు డిసెంబర్ 11 :**
నెమరగొముల గ్రామంలో బస్సు సౌకర్యం లెనందుగా ఇట్టి విషయం లో చెంగిచెర్ల బస్ డిపో మేనేజర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి స్థానిక ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి ఫోన్ కాల్ మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని సమస్యను విన్నపించడం జరిగింది

## శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో భారీ ఎత్తున చేరిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు



**వలిగొండ వెలుతురు డిసెంబర్ 11:**
భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంక్షేమలో భారీ ఎత్తున బిఆర్ఎస్ ముఖ్య నాయకులు చేరడము జరిగింది గంగాధర్ రాములు మాజీ ఆత్మ చెర్మెన్, మమీల రత్నయ్య, పోలేపక బిక్షపతి, ఇంకా చాలా మంది చేరినారు

## గ్రామ అభివృద్ధి కావాలి అంటే కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీ తో గెలవాలి

**భువనగిరి (వెలుతురు) డిసెంబర్ 11 :**



గురువారం రోజున భువనగిరి మండలం వివిధ గ్రామలలో ప్రచారం లో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి ప్రచారం లో పాల్గున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామ అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను భారీ మెజారిటీ తో గెల్పించాలి అని పిలపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బర్రె జహంగీర్ కృష్ణ రెడ్డి వివిధ గ్రామల సర్పంచ్ అభ్యర్థులు పాల్గున్నారు

## ఉద్యమ నేత డాక్టర్ అశోక్ ని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 11:**
తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ ఎన్ అశోక్ తల్లి మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాత్రి 9 గంటలకు స్వయానా డాక్టర్ అశోక్ ఇంటికి వచ్చి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భుజం తట్టి ధైర్యం చెప్పి ఓదార్చారు. కుటుంబ విషయాలు అడిగి తెలుసుకుని ఎల్లప్పుడూ అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కూరెళ్ళ నరసింహ చారి. తాళ్లపల్లి సత్తిరెడ్డి. పున్న నరసింహ. మాజీ ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, తాటిపాముల శేఖర్ గౌడ్, ఎర్రోళ్ల సుక్కమ్మ, తాటిపాముల లింగస్వామి,తాటిపాముల కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. జేపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**- జేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కొర్రవత్ కవిత పవన్ నాయక్**



**వెలుతురు, చారకొండ డిసెంబర్ 11 :**
జేపల్లి గ్రామపంచాయతీ ప్రజలు తనను ఒక్కసారి ఆశీర్వదించి ఓటు వేస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కొర్రవత్ కవిత పవన్ నాయక్ అన్నారు. జేపల్లి గ్రామపంచాయతీ వ్యా ప్తంగా గురువారం ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించి, ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ ప్రచారానికి వివిధ గ్రామాల ప్రజలు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాజీ ఎంపీటీసీ నృపాల్ నాయక్ నాయకత్వంలో నేను జేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా నని తనకు ఒక్క అవకాశం ఇవ్వండి కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని గడపగడ పకు తిరిగి ఓటు అడుగుతున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ సహాయ సహకారాలను అందిస్తు న్నారు. పదవిలో లేకపోయినా, ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ పథకాలు, వ్యక్తి గత నిబద్ధతతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ గ్రామస్తులతో కలిసి పనిచేస్తు ముందుకు వెళుతున్నారు. వి ద్యా, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, ఉపాధి వంటి రంగాలపై దృష్టి సారించడం ద్వారా అభివృద్ధి చెందుతుందని లక్ష్యం తో పని చేస్తున్నట్లు జేపల్లి అభివృద్ధిగా తన వంతు కృషి చేస్తానని కవిత పవన్ నాయక్ అన్నారు. మీ ఇంట్లో బిడ్డగా నేను మీ ముందుకు వస్తున్నానని జేపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు నన్ను ఆశీర్వ దించి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరా రు.

# ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా

**- జేపల్లి గ్రామపంచాయతీ 3వ వార్డు అభ్యర్థి మల్లెపాకుల పరుశురాం**



**వెలుతురు, చారకొండ డిసెంబర్ 11 :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని అభి వృద్ధి చేసి చూపిస్తానని జేపల్లి గ్రా మ పంచాయతీ 3వ వార్డు అభ్యర్థి మల్లెపాకుల పరుశురాం అన్నారు. జేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కొర్రవత్ కవిత పవన్ నాయక్, యువత, గ్రామస్తులతో కలిసి గురువారం ఇంటిం టికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరుశురాం మాట్లాడు తూ.. గ్రామానికి తమ వంతు సేవ చేయ డమే మా ఏకైక లక్షమని స్పష్టం చేశారు. గ్రామంలో పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరించి ప్రతీ కుటుంబం అభ్యున్నతే లక్ష్యంగా కృషి చేయడం తన బాధ్యతగా బావిస్తున్నానని హామి ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమ స్యలు సమాధానాలపై ప్రత్యేక దృష్టి పెట్ట నున్నట్లు చెప్పారు. ప్రజల ఆశీర్వాదమే మాబలం, మీ నమ్మకాని కోసం పని చేయ డానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఉత్తమ గ్రామ పంచాయతీ చేసే భాద్యత మాదని, యువత, మహిళలు, పెద్దలు అందరు.. 3వ వార్డు బ్యాలెట్ నమూ నాలో ప్యానెల్ 1లో గౌన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్, బీజేపీ పార్టీ లు బలపర్చిన సర్పంచ్ గా కుంభం వెంకట్ పాపి రెడ్డి కి అవకాసం ఇవ్వండి

**- వలిగొండ రూపురేఖలు మార్చి చూపిస్తాను.**
**- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భువనగిరి (వెలుతురు) డిసెంబర్ 11:**
వలిగొండ మండల కేంద్రములో కాంగ్రెస్ , బీజేపీ పార్టీ లు బలపర్చిన సర్పంచ్ గా కుంభం వెంకట్ పాపి రెడ్డి కి అవకాసం ఇవ్వండి వలిగొండ రూపురేఖలు మార్చి చూపిస్తాను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి 2019 కంటెస్టెడ్ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ఆత్మ ఛైర్మెన్ గంగాదారి రాములు గారిని కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంభం వెంకట్ పాపి రెడ్డి కి సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని జిల్లాలోనే వలిగొండ రూపురేఖలు మారుస్తాను, జిల్లాలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని తెలిపిన కుంభం నియోజకవర్గం లో భువనగిరి నుండి చిట్యాల వరకు 4లైన్స్ రోడ్డు వస్తుందని, గత ప్రభుత్వం లో నా సొంత మండలం పై సవితి ప్రేమ చూపించిన. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బీబీనగర్, భువనగిరి , వలిగొండ మండలాలకు సంబంధించిన భూనదిగాని కాల్వ ను గత పది సంవత్సరాల కాలములో పట్టించుకొని బిఆర్ఎస్ నాయకుడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత భూనదిగాని కాల్వ కు 240కోట్లు తెప్పించిన ఘనత మాది.. కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42% రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలను వెళతాను అని చెప్పిన మా ముఖ్యమంత్రి, అదే నినాదంతో బీసీ లకు భువనగిరి నియోజకవర్గంలో 52% బీసీ నాయకులే పోటీలో ఉన్నారు, ఇది మా కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధి అని గ్రహించాలి ప్రతిపక్ష నాయకులు.. మా వలిగొండ లో పరిస్థితి



వస్తే గత 40 సంవత్సరాలుగా సర్పంచ్ చేసిన ఘనత కుంభం రమణ రెడ్డి, ఈ రోజు ఇన్ని రోజులకు ప్రత్యేక పరిస్తితులలో అవకాశం వస్తె కుంభం రమణారెడ్డి కొడుకు మా కుంభం వెంకట్ పాపి రెడ్డి సర్పంచ్ అభ్యర్థి మీ ముందుకు వస్తున్నాడు అశ్విరదించి సర్పంచ్ గా గెలిపించాలని కోరిన కుంభం.. ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు %హీూవీ×ూ–ూూ% రత్నయ్య , పోలేపాక బిక్షపతి లతో పాటు 20మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానించిన కుంభం.. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## గ్రామ సేవకై మీ ముందుకు వస్తున్నా.. ఆశీర్వదించండి

**- సీతారాంపురంలో మచ్చ సబిత ఇంటింటి ప్రచారానికి విపరీత స్పందన**



**గుండాల, డిసెంబర్ 11 (వెలుతురు):**
సీతారాంపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ బలపరిచిన మచ్చ సబిత గురువారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుసుకున్న సందర్భంగా ఆమెకు గ్రామస్తుల నుండి మంచి ఆదరణ లభించింది. సబిత మాట్లాడుతూ "సీతారాంపురం అభివృద్ధే నా లక్ష్యం.. గ్రామ సేవకై మీ ముందుకు వచ్చాను. ఆశీర్వదిస్తే గ్రామాన్ని ప్రగతి మార్గంలో నడిపిస్తాను" అన్నారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యా సాయం గ్రామంలోని శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయాల అభివృద్ధి గ్రామస్తుల సహకారంతో దేవాలయ నిర్మాణం రోడ్లు వేయిస్తానని, మంచినీటి సమస్యలకు పూర్తి పరిష్కారం ప్రతి వీధికి అవసరమైన వీధిలైట్లు ఏర్పాటు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి ప్రభుత్వ నిధులను పూర్తి పారదర్శకతతో వినియోగించడంపై హామీ "మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించండి. సీతారాంపురం అభివృద్ధి నా బాధ్యత!" అని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీగా పాల్గొని ఊరంతా ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కించారు.

## రామన్నపేట గ్రామ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి

**- సర్పంచ్ అభ్యర్థి మల్లేష్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 11:**
మేజర్ గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరము కృషి చేస్తానని సిపిఎం పార్టీ వలపర్చిన టిఆర్ఎస్ అభ్యర్థి మిరియాల మల్లేష్ మిర్యాల మల్లేష్ ఓటర్లకు తెలిపారు. రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 6,7,8,9 వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో మల్లేష్ ను అధిక గెలిపించాలని కోరుతూ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ టిఆర్ఎస్ అభ్యర్థి మిర్యాల మల్లేష్ మాట్లాడుతూ నన్ను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ప్రభుత్వం పథకాలు మంజూరుకు సీసీ రోడ్లు డ్రైనేజ్ కాలువ లు వీధి దీపాలు ఏర్పాటుకు కృషి చేస్తానని, ఆయన తెలిపారు. రామన్నపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి 50 పడకల నుండి వంద పడకల వరకు పెంచడానికి తన వంతు సోయశక్తుల కృషి చేస్తానని మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఆరువారు ప్లాంట్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీటిని అందించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు బందెల రాములు, రామిని లక్ష్మణ్, మాజీ కో - ఆప్షన్ సభ్యులు అమీర్ ఖాన్, గొరిగే నరసింహ, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పోతరాజు సాయికుమార్, ఎండి.ఏజాస్ 8 వార్డ్ అభ్యర్థి లవణం రాము, ఒకటవ వార్డు అభ్యర్థి జడ సంతోష్, అండాలు, రాధిక, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి అవకాశం కల్పించండి.

**- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గరికె సత్యనారాయణ**



**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 11:**
మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని పద్మశాలి కాలనీలో విస్తృత ప్రచారం మరియు రామన్నపేట పురవీధుల్లో రోడ్ షో నిర్వహించిన సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గరికె సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు, గంగాపురం యాదయ్య, సిహెచ్ మల్లేష్, వుట్కూరి కృష్ణ ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్, పల్లె మల్లేష్, గంగాపురం నవీన్, ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.




నెమరగోముల గ్రామ ప్రజలకు నా యొక్క నమస్కారం
నేను 9వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను దయచేసి అందరూ నా మీదదయ తలచి
మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని
చేతులు జోడిచ్చి ప్రార్థిస్తున్నాను
కోరిమిళ్ల కృష్ణ రెడ్డి , 9వ వార్డు అభ్యర్థి
సేవే నా లక్ష్యం మన వార్డు అభివృద్ధి నా ధ్యేయం

## దాతృత్వం చాటిన చిలువేరు సమ్మయ్య గౌడ్...

**- దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేసిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత..**



**కేసముద్రం వెలుతురు డిసెంబర్ 11:**



కేసముద్రం మున్సిపాలిటీ బడి తండాకి చెందిన భానోత్ మంగని-బాలు ల కుమారుడు చికెన్ సెంటర్లో పనిచేసే కడు బీదవాడైన బానోత్ సందీప్ గురువారం మృతి చెందారు..ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానిక యువకులు దుష్యంత్ నాయక్ సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ వెంటనే బడితండా బాధితుడి ఇంటికి చేరుకొని సందీప్ పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులర్పించారు.. బాధితుడి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు.మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని దహన సంస్కారాలకు నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి తండావాసులు సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు..

## ఆదరించి అవకాశం కల్పించండి. అభివృద్ధి చేసి చూపిస్తా.

**- కొమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి.**

**- రామన్నపేట టు హైదరాబాద్ బస్సు సౌకర్యం కల్పిస్తా.**





**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 11:** మండలం కొమ్మాయిగూడెం గ్రామం కన్నతల్లికి సేవ ఉన్న ఊరుని అభివృద్ధి చేయడంలో కంకణ బద్ధుడనై ఉన్నాను. కొమ్మాయిగూడెం ప్రజలు పెద్దలు అందరూ అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధికి పాటుపడతాను,యువత ఉపాధి ఏర్పాటు కోసం వివిధ రకాల కంపెనీల్లో వారి యొక్క విద్యా ర్హతను బట్టి మౌలిక సదుపాయాలను వివిధ రకాల కంపెనీలో ఉద్యోగాలు కల్పిస్తా,చదువుకున్న మహిళలకు ఏఐ కంప్యూటర్ శిక్షణ ఇప్పిస్తా గ్రామంలో మా పెద్దలు ప్రైమరీ స్కూలుకు రెండు ఎకరాల స్థలం ఇచ్చినారు.మా తండ్రి హైస్కూల్ కు మూడు ఎకరాల సొంత స్థలం ఇవ్వడం జరిగింది. క్రీడా ప్రాంగణం కోసం 30 గుంటల స్థలం ఇవ్వడం జరిగినది.గ్రామంలోని యువకులకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తా,రైతులకు పర్మినెంట్ కళ్ళం ఏర్పాటు చేయిస్తా, ఎస్సీ సోదరులకు సుమారు రెండు లక్షల రూపాయల ఖర్చుతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తా,మినీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తా, గ్రామంలో పర్మినెంట్ మంచినీటి సౌకర్యం, గ్రామంలో మొక్కలను విరివిగా నాటడం జరుగుతుంది. కొమ్మాయిగూడెం టు వెలిమినేడు బిటి రోడ్డు ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ఏర్పాటు చేయిస్తా,కొమ్మాయిగూడెం నుంచి చెరువు మీదుగా చిట్యాల రోడ్డుకు వెళ్లే మార్గంలో ఐదు ఫీట్ల హైట్ వచ్చే విధంగా మట్టి రోడ్డు ఏర్పాటు చేయిస్తా,గత 30 సంవత్సరాల నుంచి ప్రైమరీ స్కూల్లో వాలంటీర్ టీచర్ ను ఏర్పాటు చేయించిన, గ్రామంలో మొదటి నుండి చివరి వరకు ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో సిసి రోడ్డు వేయించి సెంటర్ లైట్ సిస్టం ఏర్పాటు చేస్తా,రోడ్డుకు ఇరువైపులా గ్రామంలో ప్రతి గల్లీకి సీసీ రోడ్డు ఏపిస్తా, ఇందిరమ్మ ఇండ్లకు ఇండ్ల స్థలం లేని వారికి 50 గజాల చదరపు స్థలం ఇవ్వడం జరుగుతుంది.శివాజీ యూత్ మినీ స్టేడియం ఏర్పాటు చేసి వారికి మూడు గుంటల స్థలం ఇవ్వడం జరిగింది.గ్రామంలో మాదకద్రవ్యాలను అరికట్టడం జరుగుతుంది, మహిళా సంఘాల వారికి ఎమ్మెల్యే సహకారంతో సంఘం భవనం నిర్మాణం అదనపు ఖర్చులు అయితే సొంతంగా భరిస్తా,లారీ డ్రైవర్ అసోసియేషన్ వారికి 100 గజాల చదరపు స్థలం ఇవ్వడం జరిగింది వారికి సొంతంగా భవనం ఏర్పాటు చేస్తా,రజక సోదరులకు మడేల్ గూడెం నిర్మాణం కోసం 200 చదరపు గజాల భూమి విరాళంగా ఇవ్వడం జరిగింది కొమ్మాయిగూడెం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ఉండే విధంగా చేస్తానన్నారు.

## సర్పంచ్ గా గెలిపించండి అభివృద్ధి చేస్తాం

**- బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థుల వేడుకోలు**

**- బి ఆర్ ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం**







**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 11:** సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థులు ఓటర్లను వేడుకున్నారు. మండలంలోని పైతర, కోనాపూర్, యనగండ్ల గ్రామంలో బి ఆర్ ఎస్ మద్దతుతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ కార్యకర్తలతో కలిసి వారి గ్రామంలో భారీ ప్రచారం నిర్వహించారు.

"రవితేజను గెలిపించండి ఓ గజ్జల మోనారి"

పైతర సర్పంచ్ అభ్యర్థి యాబన్నగారి రవితేజ రెడ్డి కార్యకర్తలతో భారీ ప్రచారం కొనసాగించారు. మహిళా కార్యకర్తలు "అక్కల్లారా చెల్లెల్లారా ఓ గజ్జల మోనారి" పాటతో ప్రచారం చేస్తూ రవితేజకు ఓటేయాలని, బ్యాట్ గుర్తును గెలిపించాలని చేసిన ప్రచారం ఆకట్టుకుంది. సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామానికి సేవ చేసుకుంటానని సర్పంచ్ అభ్యర్థి రవితేజ ఓటర్లను కోరారు.

కోనాపూర్ లో...

కోనాపూర్ లో టిఆర్ఎస్ అభ్యర్థి మోత్కు నిర్మల మల్లేశం మండల పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తునుకూలపల్లి సంతోష్ రావు, ఇతర నాయకులు కార్యకర్తలతో కలిసి వాడవాడల తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బి ఆర్ ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల వెన్నంటి ఉండి ప్రజల తల్లో నాలుకనై గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.

యెనిగండ్ల...

యెనిగండ్ల సర్పంచ్ అభ్యర్థి కోరబోయిన లక్ష్మీ పెంటయ్య మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. బ్యాట్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.

## జోరుగా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం

**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 11:** మండలంలో సర్పంచ్ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. పైతరలో కాంగ్రెస్ అభ్యర్థి ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి తన కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటేసి సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. నిత్యం





ప్రజలతో కలిసి ఉంటూ గ్రామ సమస్యలు తీరుస్తానన్నారు. మరోవైపు కోనాపూర్ లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బండి మల్లమ్మ మల్లేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ తోనే గ్రామీణ, పేద ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రజలకు వివరించారు. తనను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.







# నమ్మకాల ఊబిలో నలిగిపోతున్న బతుకులు

*మంత్రాల మాయలో జనం.. మరుగవుతున్న విజ్ఞానం! వైద్యంపై అపనమ్మకం.. మూఢవిశ్వాసాలకే జై కొడుతున్న ప్రజలుఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పరుగులు పెడుతున్నా, కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఇంకా మూఢనమ్మకాల ఊబిలోనే కొట్టుమిట్టాడుతున్నారు. చిన్న జ్వరం నుండి దీర్ఘకాలిక వ్యాధుల వరకు, ఆసుపత్రికి వెళ్ళడం కన్నా మంత్రగాళ్లను ఆశ్రయించడమే మేలని భావిస్తున్నారు. ఈ గుడ్డి నమ్మకాలే కొందరి పాలిట శాపంగా మారుతుండగా, మరికొందరిని ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చిదిమేస్తున్నాయి.మంత్రాలకే మా ఓటు!*

- **పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఒకటే దారి**
- **ఏ రోగం వచ్చినా మంత్రం తో తగ్గుతుందని ప్రజల నమ్మకం**
- **మంత్రించే స్వాముల సంఖ్య పెరుగుతున్న ధోరణి**
- **డాక్టర్ల కంటే మంత్ర వైద్యుల వద్దకే జనాలు**
- **పున్నమి,అమావాస్య లను గట్టిగా నమ్ముతున్న జనం**
- **స్పీడ్ బ్రేకర్లకు ఆగని వాహనాలు..కుంకుమ నిమ్మకాయతో ఆగుతున్న వైనం**
- **దేవుళ్ళను,డాక్టర్లను నమ్మని కొందరు జనాలు**
- **తాయెత్తులు,ఊదు కు ఫిదా అవుతున్న జనాలు**
- **ఘండాలు,దోషాలు అంటూ డబ్బులు వసూలు చేస్తున్న మాయగాళ్లు**
- **ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరుతున్న విద్యా వేత్తలు**



**రంగ కవిత గౌడ్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా వెలుతురు స్టాఫర్**

పిల్లల నుండి పెద్దల వరకు అనారోగ్యం బారిన పడితే చాలు, మందుల కంటే ముందుగా మంత్రాలను నమ్ముకుంటున్నారు. ఏ రోగం వచ్చినా మంత్రం వేస్తే తగ్గిపోతుందన్న బలమైన విశ్వాసం వారిలో నాటుకుపోయింది. దీంతో గ్రామాల్లో పుట్టగొడుగుల్లా మంత్రగాళ్లు, స్వాములు వెలుస్తున్నారు. డాక్టర్ల కంటే వీరి వద్దకే ప్రజలు క్యూ కడుతున్నారు. ముఖ్యంగా అమావాస్య, పున్నమి రోజుల్లో వీరి ఇళ్ల వద్ద జాతరను తలపించే వాతావరణం కనిపిస్తోంది. అనారోగ్యాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు.. ఇలా ఏది వచ్చినా దానికి కారణం గండాలు, దోషాలేనని నమ్మిస్తున్నారు. వాటిని తొలగిస్తామంటూ తాయెత్తులు, ఊదు (మంత్రించిన బూడిద) ఇచ్చి అమాయకుల జేబులకు చిల్లు పెడుతున్నారు.అంతటా అపనమ్మకమే! ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను లెక్కచేయని వాహనదారులు, రోడ్డుపై పెట్టిన నిమ్మకాయ, కుంకుమను చూసి మాత్రం ఆగిపోవడం విచారకరం. ఇది ప్రజల్లో సైన్స్ పట్ల ఉన్న అపనమ్మకానికి, మూఢ విశ్వాసాలపై ఉన్న గుడ్డి నమ్మకానికి నిలువుటద్దం పడుతోంది. ఎంతో చదివిన వైద్యులను నమ్మని కొందరు, ఏమీ తెలియని మంత్రగాళ్ల మాటలను మాత్రం వేదవాక్కుగా భావిస్తున్నారు. వారు చెప్పే దోషాలు, ఘండాల పేరుతో వేలకు వేలు సమర్పించుకుంటున్నారు. అవగాహనతోనే మార్పు

ఈ మాయగాళ్ల చేతిలో మోసపోకుండా ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం, విద్యావంతులపై ఉంది. మూఢనమ్మకాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించాలి. సరైన సమయంలో సరైన వైద్యం అందకపోతే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి.

ప్రతి పౌరుడి బాధ్యతను గుర్తు చేస్తున్న ఆర్టికల్ 51ఏ (హెచ్)

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. దీనికి మూలాధారం మన రాజ్యాంగం. ఈ రాజ్యాంగం మనకు కేవలం హక్కులను మాత్రమే కాదు, కొన్ని ప్రాథమిక విధులను కూడా నిర్దేశించింది. అందులో అత్యంత కీలకమైనది, ప్రగతిశీల సమాజ నిర్మాణానికి పునాది వేసేది ఆర్టికల్ 51ఏ (హెచ్). కానీ, ఎంతమందికి ఈ విధి గురించి తెలుసు? ఎంతమంది దీనిని పాటిస్తున్నారు? ఏమిటీ ఆర్టికల్ 51ఏ (హెచ్)?


భారత రాజ్యాంగంలోని ఈ ఆర్టికల్ ప్రకారం, దేశంలోని ప్రతి పౌరుడూ శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతా వాదాన్ని, పరిశోధన, సంస్కరణ స్ఫూర్తిని పెంపొందించుకోవాలి. ఇది కేవలం అక్షరాల కే పరిమితం కావాల్సిన నిబంధన కాదు, మన దైనందిన జీవితంలో భాగం కావాల్సిన ఒక జీవన విధానం. గుడ్డిగా నమ్మకాలను అనుసరించడం కాదు, ప్రతి విషయాన్ని హేతుబద్ధంగా ప్రశ్నించి, కారణాలను అన్వేషించడమే ఈ ఆర్టికల్ ఆశయం.

ఆచరణలో ఏం జరుగుతోంది?

రాజ్యాంగం ఇంత స్పష్టంగా శాస్త్రీయ దృక్పథం గురించి చెబుతున్నా, నేటికీ మన సమాజంలో మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్నాయి. చిన్న అనారోగ్యానికి కూడా ఆసుపత్రికి వెళ్లకుండా మంత్రగాళ్లను, నాటు వైద్యులను ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. సైన్స్ యుగంలో జీవిస్తున్నామని చెబుతూనే, క్షుద్రపూజలు, చేతబడులు వంటి అమానవీయ చర్యలకు పాల్పడుతున్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయడమే కాదు, సమాజ పురోగతికి కూడా తీవ్ర ఆటంకం కలిగిస్తోంది.

పౌరులుగా మన కర్తవ్యం ప్రాథమిక హక్కుల గురించి మాట్లాడే మనం, ప్రాథమిక విధులను కూడా అంతే బాధ్యతగా స్వీకరించాలి.







ముఖ్యంగా ఆర్టికల్ 51ఏ (హెచ్) ను ఆచరించడం ద్వారా మన గ్రామాలు, పట్టణాల్లో పాతుకుపోయిన మూఢ విశ్వాసాలను పారద్రోల వచ్చు,తద్వారా మన సమాజాన్ని అశాస్త్రీయ ఆలోచనల నుండి విముక్తి చేసి, హేతుబద్ధమైన, మానవతావాద సమాజ నిర్మాణానికి బాటలు వేయవచ్చు. మన రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను గౌరవించడం అంటే, వారిచ్చిన విధులను మనస్ఫూర్తిగా పాటించడమే.

అవగాహన కల్పనలో అందరిదీ బాధ్యతే!

ప్రతి భారత పౌరుడికి హేతుబద్ధమైన ఆలోచనా విధానం, శాస్త్రీయ దృక్పథం ఉండాలని మన రాజ్యాంగం ఆర్టికల్ 51ఏ (హెచ్) ద్వారా స్పష్టంగా చెబుతోంది. మూఢనమ్మకాలపై పోరాటానికి, సమాజ ప్రగతికి ఇంతటి బలమైన రాజ్యాంగ సాధనం ఉన్నప్పటికీ, దాని గురించి ప్రజలలో సరైన అవగాహన కొరవడింది. ఈ కీలకమైన విధిని ప్రజల వద్దకు చేర్చాల్సిన బాధ్యత ఎవరిది? ఇది కేవలం ప్రభుత్వానిదేనా లేక సమాజంలోని ప్రతి ఒక్కరిదా?

ప్రభుత్వాల పాత్ర కీలకం

ప్రాథమిక విధులను, ముఖ్యంగా శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వాలదే ప్రధాన పాత్ర. పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ప్రచార మాధ్యమాల ద్వారా, ప్రత్యేక కార్యక్రమాల ద్వారా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, శాస్త్రీయ ఆలోచనలకు అనుకూలంగా విస్తృత ప్రచారం చేపట్టాలి. చట్టాలు చేయడం ఎంత ముఖ్యమో, వాటి వెనుక ఉన్న రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లడం కూడా అంతే ముఖ్యం.

ముందుకు రావాల్సిన పౌర సమాజం

స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు, హేతువాద సంఘాలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలి. మూఢనమ్మకాల వల్ల నష్టపోయిన వారి కథలను ఉదాహరణగా చూపుతూ, శాస్త్రీయ దృక్పథం యొక్క ప్రాముఖ్యతను వివరించాలి. ప్రజల భాషలో, వారికి అర్థమయ్యే రీతిలో చైతన్య సదస్సులు, సమావేశాలు నిర్వహించడం ద్వారా మార్పుకు బీజం వేయవచ్చు.

విద్యావంతుల బాధ్యత

చదువుకున్న ప్రతి ఒక్కరూ తమ పరిధిలో ఈ బాధ్యతను స్వీకరించాలి. తమ కుటుంబంలో, తమ చుట్టుపక్కల వారిలో హేతుబద్ధమైన ఆలోచనలను ప్రోత్సహించాలి. గుడ్డిగా ప్రతిదీ నమ్మే బదులు, ప్రశ్నించే తత్వాన్ని అలవరచాలి. ఉపాధ్యాయులు తరగతి గదుల్లో, పాత్రికేయులు తమ కథనాల్లో ఆర్టికల్ 51ఏ (హెచ్) ప్రాముఖ్యతను పదేపదే ప్రస్తావించడం ద్వారా విస్తృత ప్రభావం చూపగలరు.హక్కుల కోసం పోరాడే మనం, మన ప్రాథమిక విధులను కూడా గుర్తించి ఆచరించినప్పుడే నిజమైన పౌరులం అవుతాం. రాజ్యాంగం మనకు అందించిన ఈ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం మనందరి సమిష్టి బాధ్యత.

అడపాదడపా కార్యక్రమాలతో మార్పు సాధ్యమేనా?

సంఘటన జరిగినప్పుడు హడావుడి.. ఆ తర్వాత పూర్తి నిశ్శబ్దం! మూఢనమ్మకాలపై పోరాటంలో ప్రస్తుతం ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు అనుసరిస్తున్న తీరు ఇది. ఏదైనా దుర్ఘటన జరిగి, ప్రాణ నష్టం సంభవించినప్పుడు మాత్రమే అధికారులు, నాయకులు స్పందిస్తున్నారు. ఒకటి రెండు రోజులు సదస్సులు, ర్యాలీలు నిర్వహించి, మీడియాలో ప్రకటనలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఆ తర్వాత మళ్లీ అలాంటిదే మరో ఘటన జరిగే వరకు ఎవరూ ఆ ఊసే ఎత్తడం లేదు.ఈ "అడపాదడపా" అవగాహనా కార్యక్రమాల వల్ల క్షేత్రస్థాయిలో ఆశించిన మార్పు రావడం లేదు. ఏళ్ల తరబడి ప్రజల మనసుల్లో బలంగా నాటుకుపోయిన మూఢ విశ్వాసాలను ఒకటి రెండు రోజుల కార్యక్రమాలతో తొలగించడం అసాధ్యం. ఇది దీర్ఘకాలిక వ్యాధికి అప్పుడప్పుడు ఒక పూట మందు వేసినట్లే ఉంటుంది తప్ప, పూర్తి నివారణ అందించదు. మూఢనమ్మకాలపై పోరాటం అనేది ఒక నిరంతర ప్రక్రియగా సాగాలి. ప్రభుత్వాలు, పౌర సమాజ సంస్థలు సమన్వయంతో ఏడాది పొడవునా పనిచేయాలి. పాఠశాల స్థాయి నుండే విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి. అప్పుడే ఈ సామాజిక రుగ్మతను సమూలంగా నిర్మూలించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం..





## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 11:**



తనను ఆశీర్వదిస్తే గ్రామంలో అభివృద్ధి చేస్తానని యెనిగండ్ల బిజెపి సర్పంచ్ అభ్యర్థి కోరబోయిన అనూష శివప్రసాద్ అన్నారు. వారు బుధవారం కార్యకర్తలతో కలిసి గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలలో మార్పు రావాలని, యువతకు అవకాశం ఇవ్వాలని అప్పుడే నాయకుల స్వార్థ ప్రయోజనాలకు తావివ్వకుండా గ్రామంలో సరైన అభివృద్ధి జరుగుతుందన్నారు.

## జూకల్ గ్రామాభివృద్దే లక్ష్యం

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 11 :**



సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి లింగాపూరం రజిత వినయ్ ని ఆదరించి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి రజిత వినయ్ అన్నారు. గురువారం గ్రామంలో వివిధ వార్డులలో ప్రచారంలో పాల్గొని గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ఎంపీ సురేష్ శెట్కార్,ఎమ్మెల్యే సంజీవరెడ్డి సహకారం తీసుకుంటానని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ముఖ్యంగా గ్రామంలో రోడ్లు,డ్రైనేజీ మౌలిక వస్తుంద కల్పనకు కృషి చేస్తానన్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరమార్శ

- **అనంతరం మృతుని కుటుంబానికి 1 క్వింటా బియ్యం & రూ.5000/- వేలు ఆర్థిక సాయం**
- **సమ్మిగౌడ్ ఫౌండేషన్ నిస్వార్ధ సేవలు వెలకట్టలేనివి**
- **కేసముద్రం ఫోటోగ్రఫీ అసోసియేషన్**





**కేసముద్రం వెలుతురు డిసెంబర్ 11:**

కేసముద్రం మున్సిపాలిటీ కృష్ణాపురం కు చెందిన రమేష్ ఫోటో స్టూడియో అధినేత కుర్న నగేష్ ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందగా కేసముద్రం మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ మిత్రులు విషయం తెలిపిన వెంటనే నగేష్ భార్య భవాని,కూతురు ధరణి, కుమారుడు త్రిశూల్ లతో పాటు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి చిత్రపటానికి నివాళి అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు మున్సిపాలిటీ పరిధిలో గల సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం సమ్మి గౌడ్ వారి కుటుంబానికి 1 క్వింటా



బియ్యం, రూ. 5000/- ఆర్థిక సహాయం అందజేసారు..గత 25 ఏళ్లుగా కేసముద్రం మండలం టౌన్ లో రమేష్ స్టూడియో ని స్థాపించి మండలం లో ఎంతోమంది ని నూతన ఫోటోగ్రాఫర్స్ గా తీర్చి దిద్ది ఈ సమాజానికి కొత్త మోడల్ ఫోటోగ్రఫీ ని అందజేసిన ఘనత రమేష్ స్టూడియో అన్నదమ్ముళ్లకున్నదని అలాంటి ఒక మంచి ఫోటో గ్రాఫర్ ని మనం కోల్పోవడం చాలా బాధాకరం అని విచారణ వ్యక్తం చేసారు.. కేసముద్రం మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కేసముద్రం మండలం లో కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా కష్టం లో ప్రతీ కుటుంబానికి తనకు ఉన్నదానిలో అండగా నిలుస్తున్న సమ్మన్న నిస్వార్థ సేవలు వెలకట్టలేనివి అని మేము విషయం తెలిపిన వెంటనే స్పందించి కూర్ణ నగేష్ అన్న కుటంబానికి 10000/- పదివేలు ఆర్థిక సహాయం చెయ్యడం వారి నిస్వార్థ సేవకు నిర్వహించనం అని వారికి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ సలహాదారు సామల నర్సయ్య, ప్రభురాని, ధనలక్ష్మి,సీనియర్ ఫోటో గ్రాఫర్స్ కూర్ణ రమేష్, శారదా కుమార్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద దామోదర్,సీనియర్ ఫోటోగ్రాఫర్ బండారు సంపత్ గౌడ్,ఎనుమల కరుణాకర్,సామల ప్రవీణ్,ఆవుపాటి అనిల్, ఎండి పాషా,ఉబ్బపల్లి కృష్ణ,పూజారి నవీన్, ముప్ప శ్రీకాంత్,ఎండి రఫీ,శ్రీను,నీలం సుమన్, ఎండి రజాక్,కొత్తపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల పట్లనిర్లక్ష్యం..
# విశ్వసనీయత కోల్పోయిన "ఇండిగో సంక్షోభం"..!



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

తప్పుడు అంచనాలు, నిబంధనల ఉల్లంఘనలే 'ఇండిగో సంక్షోభం' అని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తు తున్న తరుణంలో ఇటు కేంద్ర ప్రభుత్వం, డిజిసిఎ (డైరె క్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్), అటు ఇండిగో సంస్థ ఆలస్యంగా నిద్ర మేల్కొన్నాయి. తక్కువరేట్ల పేరుతో ఎయిర్ ఇండియాతో కలిసి గుత్తాధిపత్యం (91 శాతం రవాణావాటా) చెలాయిస్తున్న ఇండిగో సంస్థ 140 కోట్ల జనాభాగల దేశంలో నిబంధనలు ఉల్లంఘించడమే కాకుండా సీజన్లవారీ అవసరాలు గుర్తించలేక నిర్వహణా లోపంతో ఎలాంటి ముందస్తు ప్రణాళికలను ఏర్పాటు చేసు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. విలువైన మానవ వనరుల సంపదను కాపాడుతూ, సురక్షితంగా వారని గమ్యాలకు చేర్చే సూపర్ హీరోలైన పైలట్లను తగినంత సంఖ్యలో ప్రణాళికాబద్ధంగా సమకూర్చుకోవడంలో విఫల మైంది. పైలట్ డ్యూటీలను నియంత్రించడంలో, వారికి తగిన విశ్రాంతి కల్పించి తక్షణం రంగంలోకి దిగేవిధంగా 'వేచిఉండే పైలట్ల'ను ప్రత్యేకంగా సిద్ధంగా ఉంచడంలో విఫలమైంది. తప్పుడు అంచనాలు, డిజిసిఎ ప్రవేశపెట్టిన నిబంధనల ఉల్లంఘన, దురాశ వీటన్నింటికీ మూలకారణ మని సాధారణ ప్రయాణికులు చేసిన విశ్లేషణ 'ఇండిగోకు ముందుగానే తెలియదా?' అనేది మిలియన్ డాలరు ప్రశ్నగా మిగిలింది. మూడు రోజుల తర్వాత ఇండిగో అధి కారికంగా క్షమాపణ చెప్పినప్పటికీ, దేశ గగన ప్రయాణ రంగం ప్రపంచవ్యాప్తంగా అభాసుపాలైన ఆరు రోజులకు కూడా ఒక స్పష్టత ఇవ్వలేకపోయింది. తీరిగ్గా కళ్ళు తెరచి 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్న రీతి'లో ఆదివారం బోర్డు సమావేశం నిర్వహించి సంక్షోభ నియంత్రణ బృందాన్ని ఏర్పాటు చేస్తామని, ప్రయాణికుల ఛార్జీలను తిరిగి చెల్లించేందుకు ఏర్పాటు చేస్తామని, డిసెంబరు 10 – 15 తేదీల నాటికి సర్వీసులను సాధారణీకరిస్తామని చెప్పడం ద్వారా మరింత నవ్వులపాలైంది. ఒకప్పుడు సమ యపాలనకు, దేశం వెలుపల, లోపల విస్తారమైన కార్యక లాపాలకు పునర్నిర్వచనం చెప్పింది ఇండిగో. కాలక్ర మేణా తననే నమ్ముకున్న లక్షలమంది ప్రయాణికులను కష్టాలకు, కన్నీళ్ళకు గురిచేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టి ఇప్పుడు అశ్వీత్వాన్ని కోల్పోయింది. ఇండిగో. ఈ నెల 2వ తేదీ నుంచి ఇండిగో విమాన సంక్షోభం మొదలైంది. 7వ తేదీనాటికి ఐదు రోజుల్లో మొత్తం 5 వేలకుపైగా విమాన సర్వీసులు రద్ద య్యాయి. సుమారు 8 లక్షల మంది ప్రయాణికులు తీవ్రంగా ప్రభావం పడింది. పౌర విమానయాన అమల్లోకి తెచ్చిన 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిట్ (ఎఫ్ డీటీఎల్)' నిబంధనల ప్రభావాన్ని సరిగా అంచనా వేయడంలో ఇండిగో విఫలమైందని పైలట్ల సంఘాలు తెలిపాయి. ఇకదేశీయ విమానయాన రంగంలో ఏకాధిపత్యం చలాయిస్తున్న ఇండిగో ప్రవర్తన ఇటీవలి రోజుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. దేశంలో 63 శాతం మార్కెట్ వాటా కలిగిన సంస్థగా, భారతీయ ప్రయాణికుల మెజారిటీ ఇండిగో పైనే ఆధారపడుతున్న వేళఅదే సంస్థ ముందస్తు సమాచారం లేకుండా వరుసగా సర్వీసులను రద్దు చేయడం, ప్రయాణికులను మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం అసలు సహించలేనిది. అయిదారు రోజులుగా ఇండిగో విమానాల రద్దు మూలంగా దేశవ్యాప్తంగా విమానాశ్రయాలు దిక్కుతోచని పరిస్థితులను చూశాయి. చెకింగ్ పూర్తి చేసుకున్న తర్వాతే విమానం రద్దయిందని తెలిసి, గత్యంతరం లేక గంటల తరబడి ఎయిర్‌పోర్టుల్లోనే మగ్గాల్సిన పరిస్థితి వేలాది మంది ప్రయాణికులది.

ఇండిగో వాదన ప్రకారం పైలట్ల విశ్రాంతి నిబంధనలు కఠినతరం కావడంతో ఇబ్బంది వచ్చిందట. కానీ ఇదే ప్రశ్నఅయితే ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని కొత్త సిబ్బందిని ఎందుకు నియమించుకోలేదు? ఇప్పటికే డీజీసీఏ ఈ ఏడాది జనవరితొ మొదలుకుని విమాన సిబ్బంది డ్యూటీ, విశ్రాంతి సమయాలపై కొత్త నిబందనలు అమలు చేస్తోందని తెలుసు. పైలట్ల భద్రత, ప్రయాణికుల భద్రత కోసం తీసుకున్న ఈ నిర్ణయం ఎవరికీ కొత్తది కాదు. మరి ఇంత పెద్ద సంస్థగా, అంత స్వీయప్రచారం చేసుకునే ఇండిగో ఈ మార్పులను ముందస్తుగా అంచనా వేయకుండా ఎలా నిర్వాకంగా వ్యవహరించగలిగింది? ఇది సూటిగా చెప్పాలంటే కంపెనీ నిర్లక్ష్యమే.

పైలట్ల కొరత ఒక రోజు లోపల పుట్టిన సమస్య కాదు. శాతం మధ్యలో సర్వీసులను రద్దు చేయాల్సిన పరిస్థితి వస్తుందని సంస్థకు తెలిసే ఉంటుంది. కానీ ప్రయాణికులకు ముందే సమాచారం ఇవ్వడం, ప్రత్యామ్నాయ సర్వీసులు ఏర్పాటు చేయడం, టికెట్లు రద్దు చేసుకున్నవారికి వెంటనే రిఫండ్‌లు ఇవ్వడం వంటి కనీస వినియోగదారుడు – కేంద్రీకృత చర్యలు కూడా ఇండిగో చేపట్టలేదు. పన్ను చెల్లించి, సమయానికి చేరుకోవాల్సిన అవసరం ఉన్న ప్రయాణికులందరికీ ఇది నేరపూరిత నిర్లక్ష్యం తప్ప మరేమీ కాదు.

విమానాశ్రయాల్లో కనిపించిన దృశ్యాలు మరింత బాధాకరంగా నిలిచాయి. చిన్నపిల్లలతో వచ్చిన కుటుంబాలు, అత్యవసర పనుల కోసం ప్రయాణించే ఉద్యోగులు, వైద్యం కోసం బయల్దేరిన వయోవృద్ధులు అందరూ ఒకే విధంగా ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది గంటల తరబడి బెంచిలపై నిద్రపోవాల్సి వచ్చింది. కొన్ని చోట్ల నీళ్లు, ఆహారం కూడా సక్రమంగా అందక ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. బాధ్యతలేమి ఎంతదూరం వెళ్లొచ్చో ఇండిగో ఈ సంఘటనలతో మరోసారి చూపించింది.

ఇలా ప్రజలను ముప్పుతిప్పలు పెట్టిన సంస్థపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించడం గమనార్హం. "ప్రయాణికులను ఇబ్బందిపెట్టిన మూల్యం ఇండిగో తప్పక చెల్లించుకోవాల్సిందే" అన్న ఆయన వ్యాఖ్య నిజంగా అమలు కావాలి. భారతదేశంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం నుంచి కఠినమైన సంకేతాలు వెళ్లాలి. లేకపోతే పెద్ద సంస్థలు తమ వద్ద మార్కెట్ శక్తి ఉందని భావించి ఇష్టారీతిగా ప్రవర్తించే ప్రమాదం ఎక్కువ.

పౌరవిమానయాన రంగం ప్రజల నిత్యజీవితంలో కీలకమైన భాగమైందని, ముఖ్యంగా మెట్రో పట్టణాల్లో విమాన ప్రయాణం ఇప్పుడు అత్యవసర అవసరమని గుర్తుంచుకోవాలి. ఇలాంటి పరిస్థితుల్లో ఒకే సంస్థపై ఉన్న ఆధారబలం పెరగడం వల్ల దాని నిర్లక్ష్యం ప్రత్యక్షంగా కోట్లాది ప్రయాణికుల జీవనాన్ని ప్రభావితం చేస్తుంది. ఇండిగో వద్ద ఉన్న మార్కెట్ వాటా దానికి మరింత సామాజిక బాధ్యతను కల్పిస్తుందికానీ అదే సంస్థ బాధ్యతను తప్పించుకుని, వినియోగదారులను అశాంతికి గురిచేయడం అసలు అంగీకారయోగ్యం కాదు.

విమానయాన రంగంలో పోటీ ఆరోగ్యకరంగా ఉండాలి. ఇండిగో వంటి భారీ సంస్థలు తప్పులకోసం శిక్షించబడితేనే పరిశ్రమలో ఉన్నవారందరికీ పాఠం అవుతుంది. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలు అనే రెండు మూల సూత్రాలపై విమానయాన వ్యవస్థ నడవాలి. సిబ్బంది కొరత ఉంటే ప్రభుత్వాన్ని, వినియోగదారులను నిందించకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలి. ప్రయాణికుల జీవితమంటే ఒక బోర్డింగ్ పాస్ కాదుఅది సమయం, ధనం, భావోద్వేగాలు, అత్యవసరతల సమాహారం.

ఇండిగో నిర్లక్ష్యం వల్ల జరిగిన అసౌకర్యాలకు కేవలం క్షమాపణ చెప్పటం సరిపోదు. బాధితులకు తగిన పరిహారం ఇవ్వాలి. సర్వీసులను రద్దు చేయాల్సి వస్తే కనీసం 24 – 48 గంటల ముందే సమాచారం ఇవ్వాలని నిబంధన తప్పనిసరి చేయాలి. పైలట్ల శిక్షణ, నియామకం వంటి విషయాలను సంస్థలు నిర్లక్ష్యం చేయకుండా ఉండేందుకు మరింత కఠిన నియంత్రణలు అవసరం.

ఇది ఒక ఎయిర్‌లైన్ సమస్య మాత్రమే కాదుఇది వినియోగదారుల హక్కుల సమస్య. ప్రయాణికులను అగౌరవపరిచే సంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావు. ప్రభుత్వం ఇప్పుడు చూపే కఠినత భవిష్యత్తులో కోట్లాది ప్రయాణికులకు రక్షణగా నిలుస్తుంది.

సంక్షిప్తంగాఇండిగో చేసిన నిర్లక్ష్యం ఒక హెచ్చరిక. "బాధ్యత" అనే మాటను పెద్ద కంపెనీలు కూడా చిన్నచూపు చూడలేవని ప్రభుత్వం ఇప్పుడు చాటి




చెప్పాలి. వినియోగదారుల శ్రమ, సమయం, ఆవేదను వాటి విలువను గౌరవించని సంస్థలకు దేశంలో స్థానం ఉండకూడదు.

డీజీసీఏ ఉత్తర్వులను పెడచెవిన పెట్టి ప్రయాణికుల ప్రాణాలను, ప్రణాళికలను తాకట్టు పెట్టిన ఇండిగోే ఇప్పుడు క్షమాపణల పేరుతో కారిస్తున్న కన్నీళ్లు మొసలికన్నీళ్లే. టికెట్ డబ్బులు వెనక్కి ఇస్తామని, వోచర్లు ఇస్తామని చెప్పడం ఎవరినీ మభ్యపెట్టలేని చిలక పలుకులు మాత్రమే. విమానాశ్రయాల్లో గంటల తరబడి పిల్లాపాపలతో అలమటిస్తూ, నేలపై పడుకొని నిద్రపోతూ, ఆహారం లేక నీటిలేక పోయిన ప్రయాణికుల దుస్థితిని ఆ చౌక మాటలు ఎలా మరిపిస్తాయి? ఒక్కో గంట ఆలస్యం వారి జీవితాలను ఎలాంటి దెబ్బలు తీయిందో ఇండిగో అర్థం చేసుకునే స్థితిలోనూ లేదు.

అత్యవసర వైద్యచికిత్స కోసం పరుగులు తీసిన వారు, పెళ్లిళ్లకు హాజరవవలసిన వారు, దేశం నలుమూలల నుండి పరీక్షలు రాయడానికి బయలుదేరిన విద్యార్థులు, కీలకమైన ఆఫీసు మీటింగులకు వెళ్లాల్సిన ఉద్యోగులు ప్రతి ఒక్కరికీ సమయం ప్రాణం. వారందరి ప్రణాళికలు ఇండిగో నిర్లక్ష్యం చేత పూర్తిగా ఛిద్రమయ్యాయి. ఈ నష్టం ఎవరు భర్తీ చేస్తారు? ఇండిగో ఇవ్వబోయే రీఫండ్‌లు ఈ దెబ్బకు దూరాన కూడా రావు.

దీనికితోడు, సమస్యను పరిష్కరించాల్సిన అత్యవసర సమయంలోనే మరో దారుణం. వేచ్చిన్న ప్రయాణికులను సత్వరం గమ్యస్థానాలకు తరలించే బదులు, ఇండిగో మాత్రం గిరాకీని సొమ్ము చేసుకునేందుకు ఇతర సంస్థల్లా టిక్కెట్ల ధరలను ఆకాశానికెత్తేసింది. ప్రజల ఇబ్బందుల్లోనూ లాభాలకే ప్రాధాన్యత ఇచ్చే ఈ దగాకోరుతనం క్షమించరానిది.

ఇదంతా జరుగుతుండగా, డీజీసీఏ స్పష్టమైన ఆదేశాలను కూడా ఇండిగో పక్కన పెట్టింది. తన స్వార్థ ప్రయోజనాల కోసం పౌరవిమానయాన రంగాన్నే స్తంభింపజేసిన ఇండిగో, చివరికి నియమాల అమలు విషయంలో డీజీసీఏనే వెనక్కి తగ్గేలా ఒత్తిడి చేయడం వ్యవస్థలకే అవమానం. ఒక ప్రైవేట్ సంస్థ క్రమశిక్షణా వ్యవస్థలపై ఇంత ప్రభావం చూపగలిగితే, దేశంలో నియంత్రణ వ్యవస్థల బలహీనత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఏ రంగంలోనైనా ఒక్కటి రెండు సంస్థలే గుత్తాధిపత్యం వహిస్తే ఫలితం ఇదేసేవల నాణ్యత పడిపోవడం, వినియోగదారులపై దౌర్జన్యం పెరగడం, నియంత్రణ సంస్థలపై ప్రభావం పెరగడం. పౌరవిమానయాన రంగంలో ఇండిగో మరియు కొన్ని పెద్ద సంస్థల ఆధిపత్యం ఈ దారుణ స్థితిని తెచ్చింది. పోటీ లేకపోతే వినియోగదారుల స్వరం అణచబడిపోతుంది.

ఇలాంటి పరిస్థితులు భవిష్యత్తులో మరల పునరావృతం కాకుండా కాచుకోవడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దేశంలో ఆరోగ్యకరమైన పోటీ వాతావరణం నెలకొల్పడం, గుత్తాధిపత్యాన్ని నివారించడం, నియమావళిని ఉల్లంఘించిన సంస్థలను కఠినంగా శిక్షించడయివి కేంద్రం తప్పనిసరిగా చేయాల్సిన పనులు. కేవలం జరిమానాలకే పరిమితం కాకుండా, ప్రయాణికుల హక్కులను రక్షించే కఠినమైన చట్టాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులకు ప్రత్యామ్నాయ సదుపాయాలను బలవంతంగా అందించే విధానాలు ఉండాలి.

ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తూ విమానయాన రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన ఇండిగో తప్పించుకోలేని తప్పు చేసింది. క్షమాపణలు చెప్పడం సరిపోదు, బాధ్యత తీసుకోవాలి. ప్రజల హక్కులే ప్రథమయకార్పొరేట్ లాభాలు కాదు అంటూ భారత ప్రభుత్వం స్పష్టమైన సందేశం ఇవ్వాల్సిన సమయం ఇది.

కింద ఇచ్చిన పాఠ్యం సుమారు 800 పదాలతో, మీరు ఇచ్చిన భావం, ఆరోపణలు, విశ్లేషణ – అన్నింటిని మెరుగైన శైలిలో సమగ్రంగా రాసిన వ్యాసం:

దాదాపు ఇరవైఏళ్ల క్రితం కార్యకలాపాలు ప్రారంభించిన ఇండిగో, చౌక ధరల విమాన సర్వీసుల ద్వారా సాధారణ ప్రయాణికులకు చేరువైన తొలి సంస్థల్లో ఒకటి. పోటీదారులతో పోలిస్తే తక్కువ ఛార్జీలు, ఎక్కువ ఫ్రీక్వెన్సీ, సమయపాలన ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకున్న ఈ సంస్థ కొద్ది వ్యవధిలోనే విస్తరించింది. అయితే, అందుకు సరిపడా మానవ వనరుల అభివృద్ధి, సేవా ప్రమాణాల మెరుగుదల అనే రెండు కీలక రంగాల్లో మాత్రం ఇండిగో స్థిరమైన పురోగతి చూపలేదన్న విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. తనకున్న పరిమిత సిబ్బందితో అధిక ఒత్తిడితో పనిచేయించడం, ప్రయాణికుల పట్ల కొద్దిగా కూడా సానుభూతి చూపకపోవడం, కొన్ని సందర్భాల్లో దురుసైన ప్రవర్తన ప్రదర్శించడం వంటి ఆరోపణలు సంస్థను పలుమార్లు ఇబ్బందుల్లో పడేశాయి. ఇండిగో సేవల నాణ్యత గురించి గతంలో ఎన్నో ఫిర్యాదులు వెలువడ్డాయి. సీటు కేటాయింపుల గందరగోళం, బోర్డింగ్ ప్రక్రియలో అనవసర తంటాలు, పిల్లలు, వృద్ధులు, ప్రత్యేక శ్రద్ధ అవసరమున్న ప్రయాణికుల పట్ల సహానుభూతి లోపించడం వంటి సమస్యలు తరచూ వినిపించేవి. ఒకవేళ సంస్థ అంతర్గత పద్ధతులు, సిబ్బంది శిక్షణ, కస్టమర్ హ్యాండ్లింగ్ వ్యవస్థలను సమయానికి మెరుగుపరచి ఉంటే, ఇలాంటి ప్రతికూలతలు తగ్గేవి.

ఇటీవలి కాలంలో అయితే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న సంఘటన దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా మారింది. సాధారణ నిబంధనల అమలు పేరుతో ఇండిగో ప్రదర్శించిన ఆతురత, అధికారులను, అంతర్జాతీయ అతిథులను, ముఖ్యంగా విదేశీ మీడియాను అసహనానికి గురిచేసింది. యంత్రాంగం ముందుగానే ఈ సంస్థ కఠిన ధోరణిపై కొరడా ఝుళిపించి ఉంటే ఇలాంటి పరువు నష్టం దేశానికి ఎదురయ్యేదే కాదు. ఒక సంస్థ నిర్లక్ష్యం మొత్తం దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రమాదం ఉంటుందని ఈ సంఘటన స్పష్టంగా తెలియజేసింది.

విశ్వవ్యాప్తంగా ఐదో అతి పెద్ద విమానయాన మార్కెట్‌గా భారత్ అవతరించడం భారత ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తోంది. శరవేగంగా పెరుగుతున్న మధ్యతరగతి, నగరీకరణ, ఉద్యోగావకాశాల విస్తరణ ం ఇవన్నీ దేశీయ విమాన ప్రయాణాలను విపరీతంగా పెంచాయి. గత ఏడాది భారత్‌లో 24 కోట్లకు పైగా ప్రయాణికులు విమానాల్లో ప్రయాణించడం ఒక మైలురాయిగా నిలిచింది. 2023 తో పోల్చితే ఈ సంఖ్య 11 శాతం అధికం. డిమాండ్ పెరిగినకొద్దీ విమానయాన సంస్థలు భారీగా కొత్త విమానాలను ఆర్డర్ చేస్తున్నాయి. పైలట్ల నుంచి ఇంజనీర్ల వరకు, గ్రౌండ్ స్టాఫ్ వరకు సుమారు ఇరవైవేల మంది అదనంగా అవసరం అవుతారని అంచనాలు చెబుతున్నాయి.

ఇంత విస్తరణ జరుగుతుండగా, మరొక పక్క విమాన రద్దులు, తరచూ ఆలస్యాలు, సాంకేతిక సమస్యలు, వాతావరణ కారణాలు, సిబ్బంది కొరత ం ఇవన్నీ ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ఒకవైపు డిమాండ్ ఏటేట పెరుగుతోందిబీ ఇంకోవైపు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వృద్ధి మాత్రం ఆ వేగానికి సరిపడట్లేదు. ప్రధాన నగరాల్లోని విమానాశ్రయాలు ఇప్పటికే ఒత్తిడికి గురవుతున్నాయి. సిబ్బంది కేటాయింపులు కూడా తగినంతగా లేవు. సంస్థలు లాభాల పేరుతో సేవల నాణ్యతపై కత్తిరింపులు చేయడం వల్ల ప్రయాణికుల అసంతృప్తి మరింత పెరిగింది.

పౌర విమానయాన రంగం ఆర్థిక ప్రగతికి పునాది వేయగల రంగం. పెట్టుబడుల రాకను పెంపొందించగలదు, ప్రపంచ వ్యాపారానికి మార్గం సుగమం చేయగలదు. విదేశీ పర్యాటకులను ఆకర్షించగలదు. ఇంతటి సామర్థ్యం ఉన్న ఈ రంగం ఇబ్బందుల్లో పడకుండా ఉండాలంటే, అందులోని సమస్యలను మూలాలు చూసి సరిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

**ప్రభుత్వం చేయాల్సినవి:**

సురక్షా ప్రమాణాల పర్యవేక్షణను కఠినతరం చేయాలి. విమానాల నిర్వహణ, సిబ్బంది పనిభారం, పని గంటల నియంత్రణఇవన్నీ కచ్చితంగా పరిశీలించాలి. ప్రయాణికుల హక్కులను రక్షించే చట్టాలను బలోపేతం చేయాలి. అనవసరంగా ఆలస్యాలు, రద్దులు జరిగితే ప్రయాణికులకు సరైన పరిహారం అందేలా నిబంధనలు అమలు చేయాలి.

**కొత్త సంస్థలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి.**

రెండు లేదా మూడు పెద్ద సంస్థల ఆధిపత్యం వల్ల పోటీ తగ్గితే, సేవలు దెబ్బతింటాయి. కొత్త సంస్థలు రాగా మార్కెట్ బలోపేతమవుతుంది. పైలట్ల శిక్షణ, భవిష్యత్ వర్క్‌ఫోర్స్ అభివృద్ధి కోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపొందించాలి. డిమాండ్ పెరుగుతున్న తరుణంలో దేశంలో సరిపడా శిక్షణ సంస్థలు అవసరం. విమానాశ్రయాల మౌలిక వసతులను విస్తరించాలి. ముఖ్యంగా రెండో, మూడో వరుస నగరాల్లో కొత్త విమానాశ్రయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇండిగో ఘటన ఒక సంస్థ అసమర్థత దేశ ప్రతిష్టను ఎలా దెబ్బతీస్తుందో చెప్పడానికి తాజా ఉదాహరణ. పెద్ద సంఖ్యలో ప్రయాణికులు, భారీ డిమాండ్, ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టి ం ఇవన్నీ భారత్‌ను విమానయాన రంగంలో మహా శక్తిగా నిలబెట్టే సామర్థ్యం కలిగిన అంశాలు. అయితే ఈ సామర్థ్యాన్ని వృథా చేసుకోవద్దంటే, ప్రతి సంస్థలో శిస్తు, సేవా ప్రమాణాలు, బాధ్యతాయుత నిర్వహణ బలపడాలి. భారత విమానయాన రంగం మరింత తేజరిల్లాలంటే, ప్రయాణిక కేంద్రిత విధానాలు, సంస్థల సమర్థత, ప్రభుత్వ పర్యవేక్షణ, ఈ మూడు చక్రాలు ఒకే దిశగా తిరగాలి. అవి సమన్వయంగా పనిచేస్తేనే భారత ఆకాశం నిజంగా ప్రపంచస్థాయి నాణ్యతతో మెరిసిపోతుంది.

## అజ్ఞాతం వీడిన నోబెల్ శాంతి గ్రహీత మచాడో

**- నార్వేలో ప్రత్యక్షమై..మద్దతుదారులకు అభివాదం**

**- తల్లి తరపున ఓస్లోలో అవార్డు స్వీకరించిన కూతురు**

**న్యూఢిల్లీ,డిసెంబర్11( వెలుతురు):**
ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, వెనెజువెలా విపక్ష నేత మరియా కొరినీ మచాడో అజ్ఞాతం వీడారు. దాదాపు ఏడాది పాటూ అజ్ఞాతంలో ఉన్న ఆమె తాజాగా నార్వేలో ప్రత్యక్షమయ్యారు. నార్వేలోని ఓ హోటల్ వద్ద బహిరంగంగా కనిపించారు. ఈ మేరకు తన మద్దతుదారులకు అభివాదం చేశారు. కాగా, ఈ ఏడాది నోబెల్ బహుమతి మచాడోను వరించిన విషయం తెలిసిందే. బుధవారం నార్వే రాజధాని ఓస్లోలో ప్రదానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మచాడో హాజరుకాలేదు. దీంతో ఆమె కుమార్తె నోబెల్ బహుమతిని స్వీకరించారు. ఇక ఈ కార్యక్రమం జరిగిన కొన్ని గంటల్లోనే మచాడో అజ్ఞాతం వీడి పబ్లిక్‌లోకి వచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. వెనెజువెలాలో మదురో నియంతృత్వ




పాలనకు వ్యతిరేకంగా అనేక ఏళ్లుగా సాగుతున్న ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమానికి మచాడో సారథ్యం వహిస్తున్నారు. ఆమె బెదిరింపులను ఎదుర్కోవడమే కాక అరెస్టు కూడా అయ్యారు. ప్రయాణ నిషేధాలను, రాజకీయ వేధింపులను ఎన్నో ఎదుర్కొన్నారు. ఇన్ని కష్టాలను తట్టుకుని కూడా ఆమె వెనెజువెలాలోనే ఉండి ఉక్కు మహిళగా గుర్తింపు పొందారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఆమె పోటీ చేయకుండా నిషేధం విధించారు. తమదే నిజమైన విజయమని ప్రతిపక్షం ప్రకటించుకున్నప్పటికీ మదురో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రతిపక్షాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలతో మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రురాలైన మచాడో 2013లో సహవ్యవస్థాపకురాలిగా వెంటే వెనెజువెలా పేరిట ఓ రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి దాని జాతీయ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు.

## చైనా సరిహద్దు వెంట ఘోర రోడ్డు ప్రమాదం

**- లోయలో పడ్డ ట్రక్కు..22మంది దుర్మరణం**

**- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

**న్యూఢిల్లీ,డిసెంబర్11( వెలుతురు):**
దేశంలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇండో – చైనా సరిహద్దు వెంబడి ఉన్న హయులియాంగ్ – చగ్లగామ్ రహదారిపై ఈ ఘటన జరిగింది. అస్సోంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన రోజు వారి కూలీలను తీసుకువెళ్తున్న ఓ ట్రక్కు మార్గమధ్యలో ఈ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న 22 మంది కూలీలు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. వాస్తవానికి ఈ ఘటన సోమవారం అంటే మూడు రోజుల క్రితం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ఓ కార్మికుడు గాయాలతో బయటపడి పట్టణానికి చేరుకున్నాడు. అతడు ఇచ్చిన సమాచారం వల్లనే ఈ విషాద ఘటన గురించి పోలీసులకు తెలిసింది. గాయపడ్డ ఆ కార్మికుడి మెరుగైన చికిత్స కోసం


Representative Image

అస్సాంకు తరలించారు. ప్రమాద ఘటన గురించి అంజావ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ మిల్లో కొజిన్ ధృవీకరించారు. ప్రమాదంపై మాట్లాడుతూ.. ఈ ఘటన అంతర్జాతీయ సరిహద్దుకు 45 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి దాదాపు 10 వేల అడుగుల ఎత్తులో ఉందన్నారు. ఇప్పటి వరకు 17 మృతదేహాలను వెలికి తీసినట్లు తెలిపారు. రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మిలో కొజిన్ వెల్లడించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

**- సిట్ ఎదుట లొంగిపోవాలని సుప్రీం ఆదేశం**



**న్యూఢిల్లీ,డిసెంబర్11( వెలుతురు):**
ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వెంటనే సిట్ ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కస్టోడియల్ దర్యాప్తునకు సిట్‌కు అనుమతిచ్చిన ధర్మాసనం.. ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని లేకుండా చూడాలని స్పష్టం చేసింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ విచారణకు సహకరించాలని కోర్టు చెప్పినా.. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు చూపించాలని కోర్టు ఆయనకు చెప్పినప్పటికీ కేవలం రెండు పాస్‌వర్డ్‌లను మాత్రమే రీసెట్ చేశారని.. రీసెట్ చేసిన రెండు అకౌంట్లలోని సమాచారాన్ని ముందే డిలీట్ చేశారని చెప్పారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. 'కోర్టు పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించడం వల్ల దర్యాప్తునకు సహకరించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీనిపై మీరేమంటారు' అని ప్రభాకర్‌రావు తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్‌ను ప్రశ్నించారు. పిటిషనర్ దర్యాప్తునకు సహకరిస్తున్న విషయాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆ అఫిడవిట్‌ను మంగళవారం సాయంత్రం 4 గంటలకు దాఖలు చేయడంతో పరిశీలించలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్దార్థ లూథ్రా బుధవారం జరిగిన విచారణ సందర్భంగా చెప్పారు. ఇరువైపులా వాదనల అనంతరం సిట్ అధికారి ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలని ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది.

## ఇండిగో బంపర్ ఆఫర్

**- ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్**




**న్యూఢిల్లీ,డిసెంబర్11( వెలుతురు):**
కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3, 4 , 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టు(ంతిసూనీసబి)ల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(ఆఉఅం) మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్టు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉండనుంది. రానున్న 12 నెలల్లో తమ సంస్థకు చెందిన ÷÷–లట్లైలో ప్రయాణించేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది ఇండిగో. అయితే.. ఏయే ప్రయాణికులకు ఎంత మేర పరిహారం కింద చెల్లిస్తారనే వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు.

## కబ్జా చేసినట్లు రుజువు చేస్తే జైలుకెళతా

**- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**హైదరాబాద్, డిసెంబర్11(వెలుతురు):**
తాను ఎలాంటి కబ్జాలకు పాల్పడ లేదని.. తానేంటో ప్రజలకు తెలుసునని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. తాను కబ్జాలకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐడీపీఎల్ భూముల కబ్జాపై తనపై ఇద్దరు నేతలు అసత్య ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. ఆ భూముల్లో నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్తే ఆత్మాహుతి చేసుకుంటానని ఆయన హెచ్చరించారు. ఆ భూముల్లో తాను గజం జాగా కబ్జా చేశానని నిరూపిస్తే.. తాను జైలుకెళ్లేందుకు సిద్ధమని చెప్పారు. రూ. 4 వేల కోట్ల విలువైన భూ వివాదంపై లోతుగా దర్యాప్తు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా పాల్పడుతున్నారని తాను గతంలోనే చాలాసార్లు ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అక్కడ స్థానికంగా ఉంటున్న ఇంద్రనగర్ 70 ఏళ్ల క్రితం ఏర్పడిందని తెలిపారు. అక్కడ నివసిస్తున్న ప్రజల కోసం డ్రైనేజీ, రహదారుల సౌకర్యం కల్పించాలంటూ జీహెచ్‌ఎంసీ నుంచి గతంలో నిధులు తీసుకొచ్చానని వివరించారు. అయితే ఐడిపిఎల్ ఉద్యోగులను తాను బెదిరించాననేది పూర్తిగా అవాస్తవమని ప్రకటించారు. ఈ ఆరోపణలను తాను పూర్తిగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాధవరం కృష్ణారావుపై ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం ఎమ్మెల్యే కృష్ణారావు కాస్తా ఘాటుగా స్పందించారు. దాంతో ఎమ్మెల్యే కృష్ణారావుపై జాగృతి నేతలతోపాటు అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. ఆధారాలతో సహా అన్ని విషయాలు బయటపెడతానంటూ కవిత స్పష్టం చేశారు.

# విద్యావంతుడుతోనే అభివృద్ధి



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 11 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండలంలో సత్యగామ గ్రామ సర్పంచ్ అభ్యర్తి విద్యావంతులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సత్యగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాయిని శ్రీనివాస్ అన్నారు.నారాయణఖేడ్ మండల పరిధిలోని సత్యగామ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాయిని శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పడుతో పాటు, నిరుద్యోగులకు వివిధ పోటీ పరీక్షల శిక్షణ కేంద్రాన్ని గ్రామంలోని ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్రామంలో తాగునీటి మౌలిక సదుపాయాలు, రోడ్డు, నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తానని చెప్పారు. గురువారం గ్రామంలోని వివిధ వార్డులలో తన మద్దతు దారులతో కలిసి కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రచార



కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి .. కలిసి అభివృద్ధి చేసుకుందాం ..

**- ఆవుల రాజు రెడ్డి**



**కొల్హారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 11:**
మండలంలో సర్పంచ్ గా పోటీ చేసే కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించాలని, తద్వారా ప్రభుత్వ సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఆవుల రాజిరెడ్డి అన్నారు. గురువారం మండల పర్యటనలో భాగంగా కిష్టాపూర్, ఘనపూర్, సంగాయిపేట, రంగంపేటలో ఆయన పర్యటించారు. కిష్టాపూర్ లో కాంగ్రెస్ మద్దతు దారు



నాగులగారి ప్రవళిక మల్లేశం గౌడ్లను గెలిపించాలని ఓటర్లనుకోరారు. పలువురు గ్రామస్తు పలువురు గ్రామస్తులు గ్రామ సమస్యలను రాజిరెడ్డికి వినిపించారు. అనంతరం రాజు రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామంలోకి వెళ్లే బీటీ రోడ్డును నిర్మిస్తామని, ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా పొడిగిస్తామని, సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించే అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఘనపూర్ లో ప్రచార రతాన్ని ప్రారంభించి కాంగ్రెస్ మద్దతు దారు చందాపురం మధుసూదన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ రహమత్‌నగర్ లో అగ్నిప్రమాదం

**- మంటల్లో మూడు కార్లు..ఒక ఆటో దగ్ధం**

**హైదరాబాద్,డిసెంబర్11( వెలుతురు):**
జూబ్లీహిల్స్ రహమత్‌నగర్ ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ మంటల్లో మూడు కార్లు, ఒక ఆటో దగ్ధమయ్యాయి. వీటితో పాటు సమీపంలో పార్కింగ్ చేసిన వాహనాలకు మంటలు అంటుకున్నాయి. అగ్నిప్రమాదం ధాటికి మంటలు ఎగసి పడ్డాయి. స్థానికులు ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. సమాచారం అందగానే సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మరోవైపు పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. స్థానికులను సంఘటనా స్థలం నుంచి దూరంగా పంపించివేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై దగ్గరలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. గంజాయి మత్తులో ఓ వ్యక్తి చెత్తకు నిప్పు అంటించినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని ఇళ్ల వారు ఈ గ్రౌండ్‌లో కార్లు పార్కింగ్ చేస్తుంటారని పోలీసులు తెలిపారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? దురుద్దేశంతో చేశారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. ఘటనా స్థలాన్ని ఎస్ఆర్ నగర్ ఏసీపీ రాఘవేంద్రరావు, బోరబండ ఇన్‌స్పెక్టర్ సురేందర్ పరిశీలించారు.

# ఇంటికో పారిశ్రామిక వేత్తకాదు..

**- ఎస్సీ,ఎస్టీ పారిశ్రామిక వేత్తల సబ్సిడీ చెల్లించండి**

**- దీక్షా శిబిరం వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు**

**గుంటూరు, డిసెంబర్ 11, ( వెలుతురు)**
ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల సబ్సిడీ విడుదలపై ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మంగళగిరి ఏపీఐఐసీ భవనం గేటు వద్ద రాష్ట్రవ్యాప్తంగా 8,000 మంది ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 100 శాతం సబ్సిడీ చెల్లించాలని ఏపీ జేఏసీ ఆధ్వర్యంలోనిరవధిక ధర్నా చేపట్టారు. ఈ శిబిరాన్ని సందర్శించిన శ్రీనివాసరావు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇంటికొక పారిశ్రామిక వేత్తను చేస్తానని చంద్రబాబు నాయుడు చెప్పటం బాగానే ఉందని, ఉన్న ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఇవ్వవలసిన సబ్సిడీలను విడుదల చేయాలని అన్నారు. విడుదల చేయకపోవడం వలన పారిశ్రామికవేత్తలు వీధుల బయట తిరుగుతూ ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. ఏ రకమైన సహాయ సహకారాలనైనా అందిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సబ్సిడీలు చెల్లిస్తారని ఆశపడ్డారని? కానీ క్రమక్రమంగా అవి ఆవిరై పోయాయని తెలిపారు. దీంతో పారిశ్రామికవేత్తలుగా ఉన్న ఎస్సీ ఎస్టీ మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి దుర్భర పరిస్థితి ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. చంటి పిల్లలతో ఇక్కడకు వచ్చి ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రావలసిన చెల్లింపులు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇక్కడకు వచ్చినవారిని వాష్ రూములకు కూడా పోనివ్వకుండా అధికారులు వారిపై జులుం ప్రదర్శించడం దారుణమన్నారు. కులవివక్ష చూపుతున్నారని విమర్శించారు. కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం దారుణమన్నారు. ఇక్కడ కూర్చొని అన్నం తింటున్న ప్లేట్లను విసిరి వేయడం దారుణమైన చర్య అన్నారు. కనీసం మానవ హక్కుల కూడా లేకుండా ఇక్కడ అధికారి యంత్రాంగం ఉందని ధ్వజమెత్తారు. వారిపై ఎస్సీ, ఎస్టీ



అట్రాసిటీ యాక్ట్ ప్రకారం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఇక్కడ ఉన్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమా? అగ్రవర్ణ ప్రభుత్వమా అని ప్రశ్నించారు. పెద్ద కంపెనీలకు వందల కోట్ల రూపాయలను పూర్తిగా చెల్లించడం జరిగిందని అన్నారు. దీన్ని బట్టి చూస్తే సామాజికంగా అణిచివేసేందుకు ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. 600 కోట్ల రూపాయలు చెల్లించడానికి డబ్బులు లేకపోవడం దారుణమన్నారు. గూగుల్ కు 22 వేల కోట్ల రూపాయలు ఇవ్వడానికి ఎక్కడ నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా పరిపాలన చేస్తున్నామని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం పార్టీ లాగా చూడడం దారుణమని అన్నారు. నెల్లూరులో పెంచలయ్యను హత్య చేసినా ఖండించలేని పరిస్థితిలో హోం మంత్రి ఉన్నారని అన్నారు. అలాంటి హోం మంత్రి ఇక్కడ మహిళలను అవమానపరు స్తున్నప్పటికీ పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ సమస్యను సామాజికంగా అణగారిన ప్రజల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తెలియజేస్తుందని అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ ?. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 100 శాతం రాయితీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనే కెవిపిఎస్ తరఫున ఈ శాఖ ఉన్నతాధికారులకు లేఖలు కూడా రాయడం జరిగిందని అన్నారు. సిపిఎం నాయకులు కూడా లేఖలు రాశారని అన్నారు. అయినప్పటికీ ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. రాయితీలు విడుదల చేసే వరకు ఇక్కడే ఉండి సాధించుకోవాలని వి.శ్రీనివాసరావు కోరారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తా




**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 11 :**
సంగారెడ్డి జిల్లా :-నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఈడ్గి రుక్మిణి లక్ష్మా గౌడ్ అన్నారు.గ్రామంలో తాగునీటి మౌలిక సదుపాయాలు, రోడ్డు, నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తానని చెప్పారు. గురువారం గ్రామంలోని వివిధ వార్డులలో తన మద్దతు దారులతో కలిసి ఉంగరం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిపించండి గడప కారం కావలుండి సేవ చేస్తా



**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 11:**
సర్పంచ్ గా గెలిపిస్తే ప్రతి ఇంటి గడప కాడ కావలి ఉండి ప్రజాసేవ చేస్తానని చిన్న ఘనపూర్ బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి పులబోయిన మల్లేశం అన్నారు. గురువారం మండల బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మల్లేశం మాట్లాడుతూ తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఒక్కసారి గెలిపిస్తే ఐదు సంవత్సరాల పాటు మరువకుండా సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, బాగా రెడ్డి, సోమ నర్సింలు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## లగచర్లలో బిఆర్ఎస్ మద్దతుదారుల గెలుపు

**మహబూబ్‌నగర్,డిసెంబర్11( వెలుతురు):**
సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ లో భూమి కోసం పోరాటం చేసిన లగచర్ల బీఆర్ఎస్ కు జై కొట్టింది. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టిన అక్కడి గిరిజనులు తమకు ఆపదగా నిలిచిన బీఆర్ఎస్‌కు జేజేలు పలికారు. దుద్యాల మండలంలోని సత్తారుకుంట తండాలో మూడవత్ పూజ, రోటిబండ తండాలో రుక్కమ్మ బీఆర్ఎస్ మద్దతుతో విజయం సాధించారు. లగచర్ల, హకీంపేట గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ ఎదురీదుతుంది. సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ ఫార్మ క్లస్టర్‌కు బీజం వేసిన దానిపై లగచర్లలో పోరాటం జరిగింది. ఇక్కడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుల స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులే గెలుపొందారు. బీఆర్ఎస్‌కు గిరిజన తండాలు జై కొట్టాయి. ఇప్పటికే రెండు చోట్ల సర్పంచ్ స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులు గెలుపొందగా మరో రెండుచోట్ల విజయం వైపు దూసుకెళుతున్నారు. కొడంగల్ మండలంలోని కాజా అహ్మద్‌పల్లిలో లో సర్పంచ్ అభ్యర్థిగా (కాంగ్రెస్)పోటీ చేసిన తెలుగు లక్ష్మి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం సంచలనంగా మారింది.

## ఒక్క ఓటుతో గెలిచిన మహిళ

**ఆదిలాబాద్,డిసెంబర్11( వెలుతురు):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం ఒక్క ఓటతో 'ఆమె'ను గెలుపు వరించింది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని వివాదాస్పద గ్రామమైన పరందొలి గ్రామ పంచాయతీ సర్పంచిగా రాఠోడ్ పుష్పలత కేవలం ఒక్క ఓటుతో ప్రత్యర్థి దీలిప్ కాటేపై గెలిచినట్లు రిటర్నింగ్ అధికారి వెంకటస్వామి ప్రకటించారు. ఈ గ్రామ పంచాయతీలో మొత్తం 873 ఓటర్లు ఉన్నారు. ఏడుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. కాటే దీలిప్‌కు 101 ఓట్లు రాగా, పుష్పలతకు 102 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఒక్క ఓటు తేడాతో ఆమెకు విజయం దక్కింది. పంచాయతీ అభివృద్ధికి తాను కృషి చేస్తామని పుష్పలత పేర్కొన్నారు.

## తల్లికోసం విదేశం నుంచి తనయుడు రాక

**జగిత్యాల,డిసెంబర్11( వెలుతురు):**
తల్లిని గెలిపించేందుకు ఓ కుమారుడు ఆస్ట్రేలియా నుంచి వచ్చి మరీ ఓటు వేశాడు. కరీంనగర్ జిల్లా కోరుట్ల మండలం సంగెం గ్రామంలో చీటి స్వరూప బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థిగా పోటీ చేశారు. ఆమె కుమారుడు ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. తల్లిని సర్పంచిగా గెలిపించేందుకు ఈ నెల 4 న ఆస్ట్రేలియా నుంచి వచ్చి ప్రచారం చేపట్టి ఈరోజు ఓటు వేశారు. దీంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. తల్లి కోసం వచ్చినందుకు అతడిని స్నేహితులు అభినందించారు.

# అఖండ-2 నుంచి శివశివ సాంగ్ విడుదల

### నేడు థియేటర్లలలో విడులకు సిద్ధం

### శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న బోయపాటి

మరికొన్ని గంటల్లో 'అఖండ 2'తో థియేటర్‌లలో సందడి చేసేందుకు బాలకృష్ణ సిద్ధమయ్యారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 12న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. తాజాగా ఇందులోని 'శివ శివ..' అంటూ సాగే ఎమోషనల్ ఆడియో సాంగ్‌ను విడుదల చేసింది. ఈ పాటకు కల్యాణ్ చక్రవర్తి లిరిక్స్ రాయగా.. కనకవ్వ, శ్రుతి రంజనీ ఆలపించారు. ప్రస్తుతం తెలుగు సినీ ప్రేక్షకులంతా ఏ సినిమా కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'అఖండ 2: తాండవం' చిత్రం డిసెంబర్ 5న విడుదల కావలసి ఉన్నా పలు కారణాల వలన వాయిదా పడింది. ఇక ఎట్టకేలకి డిసెంబర్ 12న రిలీజ్ కానుంది. బాలకృష్ణ- బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ సీక్వెల్‌కు అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయనే చెప్పాలి. విడుదల వాయిదా పడినప్పటికీ సినిమాపై ఉన్న క్రేజ్ మాత్రం రెండింతలు పెరిగింది. తాజాగా తెరుచుకున్న లిమిటెడ్ బుకింగ్స్‌తోనే అఖండ 2 ఏ రేంజ్‌లో ర్యాంపేజ్ చేస్తుందో స్పష్టమైంది. అనకాపల్లి నుంచి అమెరికా వరకు..ఎక్కడ చూసినా బాలయ్య సినిమాకే భారీ డిమాండ్. తెలుగు స్టేట్స్‌లో ఇంకా అన్ని షోలు ఓపెన్ కాకపోయినా, బుక్ మై షోలో లక్షల్లో టికెట్లు అమ్ముడైపోతున్నాయి.ఈ హడావిడి చూస్తుంటే ఆడియెన్స్‌లో ఉన్న మ్యాడ్నెస్ ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోంది. పూర్తి స్థాయి బుకింగ్స్ ఓపెన్ కాకముందే అఖండ 2 భారీ టికెట్ సేల్ సాధించింది. పూర్తి బుకింగ్స్ ఓపెన్ చేయగానే రికార్డు ఓపెనింగ్స్ పక్కానే అని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ భారీ యాక్షన్ డ్రామాలో సంయుక్తా మీనన్ హీరోయిన్ కాగా, హర్షాలీ మల్హోత్రా, ఆది పినిశెట్టి కీలక పాత్రల్లో నటించారు. థమన్ సంగీతం అందించారు. 14 రీల్స్ ప్లస్ నిర్మించిన ఈ చిత్రం బంపర్ హిట్ కొట్టడం ఖాయమే అంటున్నారు. 'అఖండ' లానే ఈ సీక్వెల్ కూడా థియేటర్లలో ఓ తాండవమే సృష్టించబోతోందని అభిమానులు నమ్ముతున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమా దర్శకుడు బోయపాటి శ్రీను, సంగీత దర్శకుడు తమన్.. శ్రీశైల మల్లన్నను దర్శించుకున్నారు. సంబంధిత వీడియోను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.




# చిరుతలో రామ్‌చరణ్‌లా ఉన్న రోషన్ కనకాల

### మోగ్లీ ప్రీ రిలీజ్ వేడుకల్లో నటుడు రానా కితాబు



రోషన్ కనకాలను చూస్తుంటే తనకు 'చిరుత'లో రామ్ చరణ్‌ను చూసినట్లు ఉందని నటుడు రానా అన్నారు. రోషన్ కనకాల హీరోగా సందీప్ రాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మోగ్లీ 2025'. సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయిక. డిసెంబర్ 13న విడుదల కానుంది. తాజాగా ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఆ వేడుకకు రానా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇదిలావుంటే రానా, విష్ణు విశాల్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'అరణ్య'. ప్రభు సాల్మన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో అడవి, ఏనుగుల రక్షణ కోసం పాటుపడే వ్యక్తిగా రానా నటించారు. తాజాగా రానా ఆ సినిమా షూటింగ్ రోజులను గుర్తుచేసుకున్నారు. షూటింగ్ జరుగుతున్న ప్రదేశంలోకి ఏనుగుల గుంపు వచ్చిందని చెప్పారు. అరణ్య షూటింగ్ కోసం ఆరు నెలలు అడవిలో ఉన్నాం. మేము కొన్ని సన్నివేశాలను ఏనుగులు ఉండే ప్రాంతంలో చేశాం. సాయంత్రం సమయానికి వెళ్లిపోవాలి అన్నారు. అనుకున్న టైమ్‌కు మన షూటింగ్‌లు ఎప్పుడూ ముగించరని అందరికీ తెలిసిందే. దీంతో రాత్రి వరకూ అక్కడే ఉన్నాం. నేను సన్నివేశంలో భాగంగా దూరంగా ఉన్నాను. సడన్‌గా అందరూ గబగబా వెళ్లిపోతున్నారు. ఎందుకు ఇలా పరిగెడుతున్నారు అని చూసేసరికి ఏనుగులు మా వైపునకు వస్తున్నాయి. దీంతో నేను, మరికొంతమంది వాటికి కనిపించకుండా చెట్ల చాటుకు వెళ్లాం. కొంచెం కూడా శబ్దం చేయకుండా అలానే మూడు గంటలు ఉన్నాం. ఆ చిమ్మచీకట్లో అలా మూడు గంటలు ఉండడం ఎప్పటికీ మర్చిపోలేను. అడవి ఎంత భయంకరంగా ఉంటుందో మొదటిసారి అప్పుడే అర్థమైంది అని రానా ఆ రోజులను గుర్తుచేసుకున్నారు. 'నేనే రాజు.. నేనే మంత్రి' తర్వాత రానా నటించిన సినిమా 'అరణ్య'. కొవిడ్ లాక్‌డౌన్ తర్వాత విడుదలైన తొలి పాన్ ఇండియా చిత్రం కూడా ఇదే. ఇందులో రానా ఫారెస్ట్ మేన్‌గా నటించారు. సందేశాత్మక చిత్రంగా ఆకట్టుకుంది.

# నాలుగు పతకాలతో గట్టి సమాధానం

టాలీవుడ్‌లో తల్లి, అత్త, అక్క, వదిన వంటి అనేక పాత్రల్లో నటించి ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటి ప్రగతి మరోసారి తన ప్రతిభతో, పట్టుదలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. కరోనా తర్వాత సోషల్ మీడియాలో యాక్టివ్‌గా మారిన ప్రగతి, రీల్స్ ద్వారా, స్టెప్పులతో, పబ్లిక్ అప్పియరెన్స్‌లతో పెద్ద ఎత్తున పాపులారిటీ దక్కించుకుంటుంది. అయితే సోషల్ మీడియా సంచలనంగా మారిన ఈ నటి, తన వ్యక్తిగత జీవితంలో మాత్రం అసలు సిసలైన్గ ÷ఫైటర్‌గా నిలుస్తోంది.కరోనా సమయంలో జిమ్ వర్కౌట్స్‌తో మొదలైన ప్రయాణం, నేడు ఆసియా లెవెల్ పతకాల వరకూ తీసుకెళ్తుందని ఎవరూ ఊహించలేదు. పవర్ లిఫ్టింగ్‌పై ఘనమైన పట్టు సాధించిన ప్రగతి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరుసగా పతకాలు గెలుచుకుంటూ 50 ఏళ్ల వయసులో కూడా యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. తాజాగా టర్కీలో జరిగిన అవార్డు ఫంక్షన్‌లో పాల్గొన్న ఆమె, నాలుగు పతకాలు సాధించి అందరు తలెత్తుకునేలా చేసింది. ఈ అద్భుత గెలుపుతో సోషల్ మీడియాలో ప్రగతి పేరు మారుమోగుతుండగా, సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు అందరూ వరుసగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గతంలో ప్రగతి జిమ్‌లో పెట్టిన ఫోటోలపై కొందరు నెటిజన్లు నెగటివ్ కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. జిమ్ డ్రెస్సింగ్‌పై, వయసుపై, వర్కౌట్‌పై వదిలిన టాక్సిక్ కామెంట్లకు ఆ సమయంలో ప్రగతి మౌనంగా ఉన్నప్పటికీ, తాజాగా త్రీ రోజెస్ సీజన్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆమె, ట్రోలర్స్‌కు ఘాటు సమాధానం ఇచ్చింది. కానీ ట్రోలర్స్‌కి నేను సాధించిన ఈ పతకాలే అసలైన సమాధానం.'అంతేకాక, తన విజయాన్ని ఇండస్ట్రీకి చెందిన అందరు మహిళలకు అంకితం చేస్తున్నాను అని తెలిపింది. ఆమె మాటలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# చిన్మయి మార్ఫింగ్ ఫోటోతో ట్రోల్

### గట్టిగా రిప్లై ఇస్తూనే ..పోలీసులకు ఫిర్యాదు

సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న దాడులకు సింగర్ చిన్మయి శ్రీపాద మరోసారి గట్టి సమాధానం ఇచ్చారు. మహిళల హక్కులు, భద్రత వంటి అంశాలపై గళమెత్తే చిన్మయి తరచూ ట్రోలింగ్‌కు గురయ్యే విషయం తెలిసిందే. అయితే ప్రతిసారి ధైర్యంగా స్పందిస్తూ, ట్రోలర్లను ఎదుర్కొనే తీరుతో ఆమె పలుమార్లు ప్రశంసలు పొందారు. తాజాగా ఆమెపై మార్ఫింగ్ ఫోటోలతో దాడి చేసిన వ్యక్తులపై చిన్మయి ఘాటుగా స్పందించి వీడియోను షేర్ చేశారు. చిన్మయి తన మార్ఫింగ్ చేసిన ఫోటోను, దాన్ని షేర్ చేసిన అకౌంట్ స్క్రీన్‌షాట్‌ను పోస్ట్ చేస్తూ, వెంటనే పోలీసులకు కంప్లయింట్ చేసినట్లు తెలిపారు. గత 8-10 వారాలుగా కొంతమంది డబ్బులు తీసుకుని తనను, తన కుటుంబాన్ని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని వీడియోలో పేర్కొన్నారు. ఈరోజు నాకు మార్ఫ్ చేసిన ఫోటో పంపించారు. వెంటనే పోలీసులకు ట్యాగ్ చేశాను. చట్టపరమైన చర్యలు తీసుకుంటారో లేదో ముఖ్యం కాదు. కానీ ఇలాంటి వ్యక్తులు అమ్మాయిలను, వారి కుటుంబాలను వేధించకుండా ఉండేందుకు ఈ వీడియో చేస్తున్నాను' అని ఆమె స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ రిలీజ్ సమయంలో చిన్మయి, ఆమె భర్త రాహుల్ రవీంద్రన్‌పై నెటిజన్లు తీవ్ర విమర్శలు, అసభ్య కామెంట్లు చేశారు. రాహుల్ ..మంగళసూత్రం గురించి మాట్లాడిన పాత వీడియోను బయటకు తీసి, దారుణమైన పదజాలంతో దూషించారు. ఈ సందర్భంలో చిన్మయి మహిళల భద్రతపై వ్యాఖ్యానించడంతో మరింతగా ట్రోలింగ్ జరిగింది. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కు ఎక్స్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇప్పుడు షేర్ చేసిన తాజా వీడియోలో కూడా చిన్మయి కొంతమంది నెటిజన్ల పేర్లు ప్రస్తావిస్తూ, 'పుట్టిన పిల్లలు చనిపోవాలని కోరుకునే ఇటువంటి అబ్బాయిలకు అమ్మాయిలను ఇచ్చి పెళ్లి చేయాలా?' అంటూ ప్రశ్నించారు. మార్ఫింగ్ ఫోటోలు వచ్చినప్పుడు భయపడకుండా, వెంటనే తమ కుటుంబ సభ్యులకు చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేయాలని మహిళలకు సూచించారు.చిన్మయి షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.






# ఓటిటిలోకి వచ్చేసిన '12ఏ రైల్వే కాలనీ'

అల్లరి నరేష్ నటించిన '12ఏ రైల్వే కాలనీ' సినిమా నవంబర్ 21న థియేటర్లలో విడుదలై పెద్దగా ఆడియన్స్‌ను ఆకట్టుకోలేకపోయింది. సూపర్ నేచురల్ థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకున్న నరేష్ ఈ సినిమా ద్వారా విభిన్నమైన ప్రయోగం చేశాడు. నాని కసరగడ్డ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించగా, కథను ప్రముఖ రచయిత, దర్శకుడు పొలిమేర అందించారు. టీజర్, ట్రైలర్ విడుదలైనప్పుడు ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అల్లరి నరేష్ కామెడీ హీరో ఇమేజ్ నుంచి బయటకు వచ్చి సీరియస్ హారర్ జానర్‌లో అడుగుపెడుతుండటం కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. అయితే సినిమా రిలీజ్ అయిన తర్వాత మాత్రం మిశ్రమ స్పందన వచ్చింది. కథనం రొటీన్‌గా ఉందని, హారర్ ఎలిమెంట్స్ కూడా పెద్దగా కనెక్ట్ కాలేదని ప్రేక్షకులు పేర్కొన్నారు. దీంతో చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభావం చూపడంలో విఫలమైంది. బాక్సాఫీస్ కలెక్షన్లు ఆశించిన స్థాయికి చేరకపోవడంతో మేకర్స్ పెద్దగా గ్యాప్ లేకుండా ఈ సినిమాను ఓటిటీలోకి తీసుకువచ్చారు. ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమాకు ఓటిటీ హక్కులు దక్కించుకుంది.

# దురంధర్‌పై హృతిక్ ప్రశంసలు

ఇటీవల విడుదలైన ధురంధర్ ప్రశంసలు అందుకుంటుంది. ఇప్పటికే పలువురు ప్రముఖులు ఈ చిత్రంపై రివ్యూ ఇవ్వగా తాజాగా హృతిక్ రోషన్ దీని గురించి మాట్లాడారు. అయితే, ఆయన వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు తప్పుపడుతున్నారు. సినిమా చాలా బాగుందన్న హృతిక్ ఇందులో చూపించిన రాజకీయ అంశాలను తాను అంగీకరించనని అన్నారు. నాకు ఈ చిత్రం చాలా నచ్చింది. ఇంత గొప్ప కథను ప్రేక్షకులకు అందించినందుకు చిత్ర బృందానికి అభినందనలు. హృదయానికి హత్తుకునేలా దీన్ని తీర్చిదిద్దారు. కథను తెరకెక్కించిన విధానం మెప్పించింది. సినిమా అంటే ఇలా ఉండాలి అనిపించింది. ఇందులో చూపించిన




రాజకీయపరమైన అంశాలను నేను అంగీకరించలేకపోతున్నా. కానీ, దర్శకులు కొన్ని విషయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి కాబట్టి అలా రూపొందించారని నేను భావిస్తున్నా. నేను ఈ చిత్రాన్ని ఆస్వాదించాను. దీనినుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని హృతిక్ అన్నారు. ఇప్పుడీ కామెంట్స్ విమర్శలకు దారితీస్తున్నాయి. ధురంధర్‌లో కేవలం పాకిస్థాన్ ఉగ్రవాదుల క్రూరత్వాన్ని చూపారని, వారి భయంకరమైన దాడులను చూపారని ఆ విషయాలను ఎందుకు అంగీకరించలేక పోతున్నారని నటుడిపై విమర్శలు కురిపిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్, మాధవన్, సంజయ్‌దత్, అక్షయ్ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా మరోవైపు కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. డిసెంబర్ 5న విడుదలైన ఈ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటివరకూ రూ.180 కోట్లు వసూలు చేసింది. ఈ వారంలో రూ.200 కోట్లు వసూలు చేయవచ్చని అభిమానులు భావిస్తున్నారు.

# హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు

**- ఉదయ్ నాగరాజు ఎన్నికపై కెటిఆర్ అభినందనలు**




**హైదరాబాద్,డిసెంబర్11( వెలుతురు):**
బ్రిటన్ ఎగువ సభ హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు ఉదయ్ నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా ఆయన ప్రస్థానాన్ని కొనియాడారు. ఇంగ్లండ్ రాజు చేతుల మీదుగా హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా నామినేట్ అయినందుకు ఉదయ్ నాగరాజు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు. యూకేలో పబ్లిక్ ఆఫీస్ కోసం పోటీ చేయడం దగ్గరి నుంచి మొదలుకొని.. నేడు ఈ అరుదైన గౌరవం దక్కించుకోవడం వరకు ఆయన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కొత్త బాధ్యతల్లో మీకు అంతా మంచే జరగాలని, మరిన్ని విజయాలు సాధించాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఉదయ్ నాగరాజు స్వస్థలం సిద్దిపేట జిల్లా కొహెడ మండలం శనిగరం. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో హనుమంత రావు–నిర్మలాదేవి దంపతులకు జన్మించారు. ఆయన వరంగల్, హైదరాబాద్‌లో చదువుకున్నారు. బ్రిటన్‌లోని ప్రముఖ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీజీ చేశారు. ఆయన ఏఐ ప్రభావాన్ని ముందే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ పేరుతో థింక్ ట్యాంక్‌ని నెలకొల్పారు. అలాగే, అంతర్జాతీయ స్థాయిలో వక్తగా పేరుపొందారు. ఇక హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు సభ్యులను ప్రధాని సలహా మేరకు ఇంగ్లండ్ రాజు నామినేట్ చేస్తుంటారు. రాజకీయ పార్టీలు, స్వతంత్ర కమిటీ, ప్రజల నుంచి సైతం నామినేషన్లు వస్తుంటాయి. నైపుణ్యం, అనుభవం, దేశానికి చేసిన సేవ ఆధారంగా హౌస్ ఆఫ్ లార్డ్స్‌కి ఎంపిక చేస్తారు. బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ పని చట్టాలను రూపొందించడం, ప్రభుత్వాన్ని పర్యవేక్షించడం, తదితర అంశాలపై చర్చించడం వంటి విధులు నిర్వహిస్తుంది.

# ముగిసిన తొలివిడత పంచాయతీ పోలింగ్

**- భారీగా తరలి వచ్చి ఓటేసిన గ్రామీణం**



**హైదరాబాద్,డిసెంబర్11( వెలుతురు):**
రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుత ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంటతో పూర్తయ్యింది. పలుచోట్ల ఒంటిగంట వరకు క్యూలో ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం అయ్యింది. రాత్రి వరకు పోలింగ్ ఫలితాలు ప్రకటించి.. ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించనున్నారు. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు పోలింగ్‌ను పర్యవేక్షించారు. తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. 12,960 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారులను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను.. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఇకపోతే పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూల్లలో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఇక మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోటీ చేస్తుండగా.. 12, 960 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే, ఒక గ్రామ పంచాయతీ, పది వార్డుల్లో ఎన్నికలను నిలిపివేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. 56,19,430 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో పురుషులు 27,41,070, మహిళలు 28,78,159, ఇతరులు 201 మంది ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారుల ను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్టు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను పరిశీలించనున్నట్లు చెప్పారు. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగించిట్టు చెప్పారు.

# జిల్లాలో ఎన్నికల తీరును పరిశీలించిన అధికారి

**నారాయణపేట,డిసెంబర్11( వెలుతురు):**
పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నారాయణపేట జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. గురువారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు కొనసాగింది. గడువులోగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లను క్యూలైన్లో ఉంచి వారికి టోకెన్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి మద్దూరు మండలంలోని పెదిరిపాడు, చెన్నారెడ్డి పల్లి, కొత్తపల్లి మండల కేంద్రం, కొత్తపల్లి తండా లోని పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించి పోలింగ్ పక్రియను పరిశీలించారు. పోలింగ్ నమోదు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓటర్లతో ఆమె మాట్లాడి సౌకర్యాల గురించి ఆరా తీశారు.

# కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

## మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల వెల్లడి



**బెంగుళూరు,డిసెంబర్11( వెలుతురు):**
భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల తెలిపారు. క్లోడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్టం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల ఇవాళ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడం ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఉత్తమైన మౌళిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్ ఎ÷–లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు. భారత్‌లోనూ మైక్రోసాఫ్ట్ సెంటర్లు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గిట్‌హబ్ లో 2030 నాటికి ఇండియా నెంబర్ వన్‌గా మారుతుందని ఆయన అంచనా వేశారు. భారత్‌లో జియోతోనూ భాగస్వామ్యం ఉందన్నారు. 2026లో కొత్త డేటా సెంటర్ ప్రాంతం ఆపరేషనల్‌గా మారనున్నట్లు నాదెళ్ల చెప్పారు. దక్షిణమధ్య భారతంలో కొత్త డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోనున్నట్లు నాదెళ్ల పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీయులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు నాదెళ్ల తెలిపారు. ప్రభుత్వానికి చెందిన ఈ–శ్రమ్ ప్రోగ్రామ్ ద్వారా అసంఘటిత కార్మికులను ఏఐతో చైతన్యపరచవచ్చు అన్నారు. భారత్‌లోని ప్రతి వ్యక్తిని, ప్రతి సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాదెళ్ల పేర్కొన్నారు.

# లోక్‌సభలో ఈ- సిగరెట్ దుమారం

## అనురాగ్ ఠాకూర్ ప్రస్తావన..స్పీకర్ ఆగ్రహం




**న్యూఢిల్లీ,డిసెంబర్11( వెలుతురు):**
పార్లమెంట్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎంపీ.. సభా పరిసరాల్లోనే ఈ–సిగరేట్ తాగినట్లు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. లోక్‌సభలో ఆయన ఈ విషయాన్ని స్పీకర్ ఓం బిర్లా ముందు ప్రస్తావించారు. అయితే ఆ ఈ–సిగరేట్ తాగిన వ్యక్తిపై చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ బిర్లా పేర్కొన్నారు. ఇలా ఎవరు చేసినా సహించేది లేదన్నారు. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీ అడిగిన సమయంలో బీజేపీ ఎంపీ ఆ విషయాన్ని గుర్తు చేశారు. సభలో ఈ–సిగరెట్లకు అనుమతి ఉందా అని ఎంపీ అనురాగ్.. స్పీకర్ బిర్లాను అడిగారు. లేదు అని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే గత కొన్ని రోజుల నుంచి టీఎంసీ ఎంపీ సభలో ఈ–సిగరేట్ తాగుతున్నట్లు ఎంపీ ఠాకూర్ ఆరోపించారు. ఆ ప్రతిపక్ష ఎంపీపై చర్యలు తీసుకోవాలని అనేకమంది బీజేపీ సభ్యులు డిమాండ్ చేశారు. భారీగా నినాదాలు రావడంతో.. సభ్యుల్ని స్పీకర్ బిర్లా శాంతపరిచారు. హుందాగా వ్యవహరించాలన్నారు.ఒకవేళ ఏదైనా లిఖితపూర్వక ఫిర్యాదు నమోదు చేస్తే, అప్పుగు ఆ ఎంపీపై చర్యలు తీసుకుంటానన్నారు. కొన్నేళ్ల క్రితమే ఇండియాలో ఈ–సిగరేట్లను నిషేధించారు. అయితే సోషల్ మీడియా పుకార్ల ప్రకారం.. టీఎంసీ ఎంపి మహువా మైత్రి.. పార్లమెంట్‌లో ఈ–సిగరేట్లు తాగుతున్నట్లు తెలిసింది.

# నకిలీ మద్యం కేసులో టిడిపి నేత అరెస్ట్

**రాయచోటి,డిసెంబర్11( వెలుతురు):**
అన్నమయ్య జిల్లా ములకలచెరువులో బయటపడ్డ నకిలీ మద్యం తయారీ కేసులో టిడిపి నేత జయచంద్రారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఆయన్ను బెంగళూరులో ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరు నుంచి రోడ్డు మార్గంలో తంబలపల్లి కోర్టుకు తీసుకు వస్తున్నారు. నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌రావుకు జయచంద్రారెడ్డి ఆర్థిక సహకారం, అండదండలు అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటివరకు 31 మంది నిందితులను అరెస్ట్ చేయగా.. జయచంద్రారెడ్డి అరెస్ట్‌తో ఆ సంఖ్య 32కి చేరింది.

# గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్

**- మాచర్ల కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులు**

**పల్నాడు,డిసెంబర్11( వెలుతురు):**
వైసిపి నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి కోర్టులో లొంగిపోయారు. గురువారం ఉదయం పల్నాడు జిల్లా మాచర్లలోని జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టుకు వారిద్దరూ వచ్చారు. ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడులో తెలుగుదేశం పార్టీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి (ఏ6), ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి (ఏ7) సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి సోదరులు చేసిన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అనంతరం వారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా నవంబర్ 28న సుప్రీంకోర్టు వీరి ముందస్తు బెయిల్‌ను రద్దు చేసి, రెండు వారాల్లోగా కింది కోర్టు ముందు లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు విధించిన గడువు ముగియనుండటంతో పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయారు. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. దానితోపాటు పోలీస్ యాక్ట్ 30ను అమలు చేస్తున్నారు. . పలువురు వైసీపీ నాయకులకు ముందస్తు చర్యల్లో భాగంగా హౌజ్ అరెస్టు చేశారు.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com